www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
23.02.2024
సంపుటి:2 సంచిక: 131

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## రైతుల సంక్షేమం కోసం
# కేంద్ర ప్రభుత్వం కృషి

- 60 వేలకు పైగా అమృత్ సరోవర్లను నిర్మించింది
- రైతులకు ప్రయోజనం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం
- చిన్న సన్నకారు రైతులకు ఆధునిక సాంకేతికత అందించడమే లక్ష్యం
- గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ ఫెడరేషన్ స్వర్ణోత్సవాలు
- రైతుల నిరసన వేళ మోడీ కీలక వ్యాఖ్యలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

రైతులు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఏ అవకాశాన్ని వదిలిపెట్టడం లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 60 వేలకు పైగా అమృత్ సరోవర్లను నిర్మించిందని తెలిపారు. దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మోదీ చెప్పారు. ఈ దేశంలోని చిన్న సన్నకారు రైతులకు కూడా ఆధునిక సాంకేతికతను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో పశువుల పెంపకందారులు, రైతులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

### 'అమూల్ ఆ స్థాయికి చేరుకోవాలి'

అమూల్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తుల కంపెనీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశంలో పాడి పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతోందని

## 27 లేదా 29 తేదీల్లో..
# మరో రెండు గ్యారంటీలు



- తెలంగాణ వాసులకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్
- 'గృహ జ్యోతి', 'గ్యాస్ సిలిండర్' పథకాల అమలు
- దరఖాస్తు చేసున్న వారిలో అర్హులకే పక్కాగా పథకాలు
- వైట్‌రేషన్‌కార్డు, 200 యూనిట్లు వాడే వారికి కరెంట్‌ఫ్రీ
- విధానాలపై కేబినేట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి రివ్యూ
- రూ. 500 కు గ్యాస్‌సిలిండర్ అమలు చేద్దాం
- మార్చి 2 నుంచి నెల నెలా జీరో కరెంట్‌బిల్లు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ వాసులకు గుడ్‌న్యూస్. త్వరలోనే మరో రెండు గ్యారంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 27న లేదా 29న ఈ గ్యారంటీలను గవర్నమెంట్ ప్రారంభించనుంది. ఈ మేరకు గ్యారంటీల అమలుకు సంబంధించిన విధి విధానాలపై గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.. ఏజెన్సీలకు చెల్లించాలా..? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అనుమానాలు అపోహాలకు తావు లేకుండా గృహ జ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు.

గృహజ్యోతి పథకానికి అర్హులైన వారికి మార్చి మొదటి వారంలో జీరో బిల్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు రూ.500 చెల్లిస్తే సిలిండర్ అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని రేవంత్ ఆదేశించారు. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొత్త దరఖాస్తు చేయాలనుకునేవారు ఎంపీడీవో, తహసీల్దార్ ఆఫీసుల్లో అప్లై చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కదిలొచ్చిన వరాల
# తల్లి సమ్మక్క

- భక్తితో ఊగిపోయిన జాతర ప్రాంగణాలు
- జంపన్న వాగులో జన సందోహం
- తడిబట్ట స్నానాలతో తల్లులకు పూజలు
- రెండో రోజు పెరిగిన వీఐపీల తాకిడి
- కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,
- ఎమ్మెల్సీలు, పార్టీల నేతల సందడి
- నేడు సీఎం, కేంద్రమంత్రి అర్జున్‌ముండా వెళ్లే ఛాన్స్

వివరాలు 2లో

# కరెంట్ కట్ చేస్తే.. ఉద్యోగం ఊస్ట్!

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్ • ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించబోమని వార్నింగ్**

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరఫున ఎక్కడా విద్యుత్‌కోతలను విధించడం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపేసిన సంఘటనలపై సీఎం విద్యుత్‌శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అలాంటి ఆఫీసర్లు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అలర్ట్‌చేశారు. రాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్ అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ పీక్ సీజన్‌కు సరిపడేంత విద్యుత్‌ను అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.



# ప్రభుత్వం, రైతులు చర్చలు జరుపాలి

- యువరైతు దుర్మరణం చెందడం బాధాకరం
- శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూసుకోవాలి
- కేంద్రానికి వెంకయ్యనాయుడు కీలక విజ్ఞప్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హర్యానాలో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల్లో యువరైతు శుభకరణ్ సింగ్ మృతిచెందిన విషయం తెలిసిందే. తాజాగా.. ఈ ఘటనపై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. రైతుల ఆందోళనలో యువరైతు దుర్మరణం చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ రిపీట్ కాకుండా ప్రభుత్వం, రైతులు చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూసుకోవాలని కోరారు. కాగా, ఇటీవల పంటలకు కనీస మద్దతు ధర, రైతు రుణమాఫీ సహా పలు డిమాండ్లపై రైతులు ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హర్యాణాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భద్రతా దళాల చేతిలో శుభకరణ్ అనే యువరైతు మరణించినట్లు రైతు సంఘాల నేతలు తెలిపారు. ఖనౌరీ ప్రాంతంలో భద్రతా సిబ్బందికి నిరసన తెలుపుతున్న రైతులకు మధ్య జరిగిన ఘర్షణలో 21 ఏళ్ల రైతు మరణించగా.. మరికొంత మంది గాయపడినట్లు కర్షక సంఘ నేతలు తెలిపారు. ఫిబ్రవరి 13న ఢిల్లీ ఛలో మార్చ్ ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన ఘర్షణల్లో ఇదే తొలి మరణమని వెల్లడించారు.

## నలుగురు గొర్రెల
# దొంగలు అరెస్ట్

- మార్చి 7 వరకు కోర్టు రిమాండ్
- చంచల్ గూడ జైలుకు అధికారులు
- రెండు కోట్ల నిధులు స్వాహా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అక్రమాలను వెలికి తీస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గొర్రెల పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై సర్కారు ఫోకస్ పెట్టింది. తాజాగా గొర్రెల పంపిణీ స్కామ్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వీరిలో కామారెడ్డి వెటర్నరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్ ఉన్నారు. నలుగురు నిందితులను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచగా.. మార్చి 7 వరకు రిమాండ్ విధించింది. దీంతో నిందితులను చంచల్‌గూడా జైలుకు తరలించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణానికి సంబంధించిన కేసును ఏసీబీ విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. దర్యాప్తులో ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ బినామీ ఖాతాలతో దాదాపు రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు తేల్చారు.

## ఫార్మా కంపెనీలపై
# అధికారుల దాడులు ఆపాలి

- చిన్న పరిశ్రమలపై దాడులు ఖండించిన యువజన సంఘాలు
- ప్రభుత్వం సహేతుకమైన దృష్టితో ఆలోచించాలని డిమాండ్




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ ఫార్మా కంపెనీలపై అధికారుల దాడులు ఆపాలని యువజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్‌చేశాయి. గురువారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో ఫార్మా కంపెనీలపై దాడులను నిరసిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్‌యూత్‌ఇండియా అధ్యక్షుడు సింభన్‌మాట్లాడుతూ.. ప్రతికూల పరిస్థితుల్లో తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్‌ప్రభుత్వం ఫార్మా, పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తామని చెప్తుండగా.. చిన్న ఫార్మా కంపెనీలను ప్రభుత్వ అధికారులు ఇబ్బందులకు గురిచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పెద్ద ఫార్మా కంపెనీల కోసం చిన్న పరిశ్రమలను బలిచేయడం తగదని హితవు పలికారు.

మిగతా 2లో

# తెలంగాణలో త్వరలో బీజేపీ సర్కారు

వివరాలు 2లో

## రైతుల సంక్షేమం కోసం
# కేంద్ర ప్రభుత్వం కృషి

**మొదటిపేజీ తరువాయి**

చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పాడి పరిశ్రమ వృద్ధి రేటు రెండు శాతం ఉండగా దేశంలో ఆరు శాతమని చెప్పారు. ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్న గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకు కేంద్రప్రభుత్వం అండగా ఉంటుందని, ఇది మోదీ గ్యారెంటీ అని ప్రధాని చెప్పారు. దేశంలో పాడి పరిశ్రమ మొత్తం టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు అని వరి, గోధుమ, చెరకు ఉత్పత్తులు మొత్తం కలిపినా అంతకాదని ప్రధాని మోదీ వెల్లడించారు.

### కాంగ్రెస్కు మోదీ చురుకలు

మెహసానా జిల్లాలో వాలినాథ్ మహాదేవ్ ఆలయాని కి ప్రారంభోత్సవం చేసిన ప్రధాని మోదీ కాంగ్రెస్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాముని జన్మస్థానం అయోధ్యలో మహా ఆలయాన్ని నిర్మిస్తే దేశ ప్రజలంతా సంతోషించగా, నెగెటివిటితో జీవించే కొందరు మాత్రం విద్వేష మార్గాన్ని వీడటం లేదంటూ కాంగ్రెస్ పేరు ప్రస్తావించకుండా ఆ పార్టీకి చురకలంటించారు. 'మందిరాలు కేవలం దేవాలయాలు మాత్రమే కాదు. కేవలం పూజలు చేయటానికి మాత్రమే కాదు. వేలాది సంవత్సరాల సంస్కృతికి, వారసత్వానికి ప్రతీకలు. మందిరాలు విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాయి. దేశాన్ని, సమాజాన్ని అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు తీసుకెళ్లటానికి మాధ్యమాలుగా ఉన్నాయి. వాలినాథ్ ధామం విద్య, సమాజ ఉద్ధరణ అనే పవిత్ర వారసత్వాన్ని పూర్తి నిష్ఠతో ముందుకు తీసుకెళ్లింది.' అని ప్రధాని మోదీ తెలిపారు.

# తెలంగాణలో త్వరలో బీజేపీ సర్కారు

- కేంద్రంలో మేమే.. రాష్ట్రంలోనూ మేమే
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ట్వీట్
- పార్లమెంటు ఎన్నికల వేళ తీవ్ర సంచలనం
- బీజేపీలో చేరబోయే ఎమ్మెల్యేలు ఎవరు?

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీజేపీఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో త్వరలో బీజేపీ అధికారంలోకి రాబోతుందంటూ వ్యాఖ్యానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనంటూ ఆయన ట్వీట్ చేశారు. ఆయన చేసిన ట్వీట్ తెలంగాణ రాజకీయాల్లో కలకలం సృష్టిస్తోంది. రెండు నెలల క్రితం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కేవలం 8 సీట్లను మాత్రమే గెలుచుకుంది. 8 మంది ఎమ్మెల్యేలు మాత్రమే కలిగి ఉన్న బీజేపీ అధికారంలోకి ఎలా వస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని బీజేపీ ఎమ్మెల్యేలు పలువురు లోక్సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో చేరతారనే ప్రచారం నడుస్తోంది. ఈ క్రమంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన ట్వీట్ ఇంట్రెస్టింగ్గా మారింది.

ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. దీంతో ఆయన త్వరలో హస్తం గూటికి చేరతారనే టాక్ నడుస్తోంది. అలాగే మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కూడా రేవంత్తో భేటీ అయ్యారు. దీంతో పాల్వాయి హరీష్ బాబుతో పాటు ఆయన కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారనే చర్చ జోరుగా నడుస్తోంది. గత కొంతకాలంగా హరీష్ బాబు కాషాయ పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఆ పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా పాల్గొనడం లేదు. పార్టీ నేతలతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రలో కూడా హరీష్ బాబు పాల్గొనడం లేదు. ఈ తరుణంలో రేవంత్ రెడ్డితో భేటీ కావడంతో పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



ఈ తరుణంలో త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఏలేటి ట్వీట్ చేయడం కీలకంగా మారింది. పార్టీ మారకుండా నేతలు, శ్రేణులను కంట్రోల్ చేసేందుకు అలాంటి వ్యాఖ్యలు చేస్తూ మైండ్ గేమ్ ఆడుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్న బీజేపీ.. 10 సీట్లను గెలుచుకోవాలనేది టార్గెట్ పెట్టుకుంది. అందుకు తగ్గట్లు వ్యూహాలకు పదును పెడుతోంది. విజయ సంకల్ప యాత్ర పేరుతో రథయాత్రను చేపట్టింది. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రలు, బీజేపీ అగ్రనేతలు ఈ యాత్రలో పాల్గొనేలా కార్యాచరణ రూపొందింది. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యేలు పార్టీ మారితే పార్టీ నేతలు, కార్యకర్తలు డీలా పడే అవకాశముంటుంది. అందుకే ఎమ్మెల్యేలను కాపాడుకునే పనిలో కాషాయదళం నిమగ్నమైంది. దీంతో నేతల్లో జోష్ నింపేందుకు త్వరలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందంటూ వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏలేటి వ్యాఖ్యలు కూడా అందులో భాగమేననని అంటున్నారు.

అటు బీఆర్ఎస్ కూడా కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఇలాంటి తరహా వ్యాఖ్యలు చేస్తోంది. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంటూ గులాబీ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ వర్గాలు మండిపడుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయంటూ ప్రజల్లో సానుభూతి పొందుతోంది. పార్లమెంట్ ఎన్నికల వరకు ఈ ఎపిసోడ్ కొనసాగే అవకాశముంది.

## ఫార్మా కంపెనీలపై
# అధికారుల దాడులు ఆపాలి

**మొదటిపేజీ తరువాయి**

వాటి లైసెన్సులు రద్దు చేసి వారిని అనేక విధాలుగా ఇబ్బంది పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలో తెలంగాణ ఫార్మా హబ్గా చలామణిలో ఉందని, ఈ దాడుల వలన తెలంగాణ ప్రతిష్ఠ దిగజారే ప్రమాదం ఉందన్నారు. చిన్న పరిశ్రమలు ఉండడం వలనే ప్రస్తుతం మనం వేసుకునే పారాసిటమల్ ట్యాబ్లెట్ రూ. 1 కు దొరుకుతోందని, భవిష్యత్లో చిన్న పరిశ్రమలు ప్రశ్నార్థకమైతే రూ. 20రూ.లకు కూడా దొరికే పరిస్థితులు ఉండవన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఫార్మా కంపెనీలు తప్పు చేస్తే పరిశోధించి కంపెనీలపై కోర్టుకు కంప్లైంట్ చేయాలి తప్పా.. మీడియాలో అసత్యపు కథనాలు ప్రచురించి ప్రచారం చేయడం వల్ల ఉపయోగం లేదన్నారు. రాష్ట్ర ప్రతిష్ఠ దిగజారుతుందని, ఇక్కడ తయారయ్యే మందులకు ఇక్కడి డాక్టర్లు ప్రిస్క్రిప్షన్లు రాసే పరిస్థితి లేదన్నారు. అధికారులు కంపెనీలపై సరైన సమాచారం లేకుండా దాడులు చేయడం ఖండిస్తున్నామన్నారు. కంపెనీలకు ట్రైనింగ్ గైడ్లైన్స్ ఇచ్చినట్లయితే.. వాళ్లకు ఏయే పరిశ్రమలు పెట్టాలి అనే దానిపై అవగాహన ఉంటుందని, ఇలా దాడులు చేసి ఇబ్బందులు పెట్టడం వలన చాలా పరిశ్రమలు ఉత్తరప్రదేశ్, గుజరాత్లాంటి రాష్ట్రాలకు వలస వెళ్తున్నాయని వాపోయారు. బీఆర్ఎస్ప్రభుత్వంలో కంపెనీలకు భూకేటాయింపు తదితర ప్రోత్సాహకాలు ఇస్తామని నమ్మక ద్రోహం చేశారని, ఈ ప్రభుత్వంలో అలా కాకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో ప్రపంచంతో పోటీ పడుతున్న ఫార్మా కంపెనీలు తెలంగాణలో అధికారుల నిరాధారమైన దాడులకు భయపడి వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. చాలా ఏండ్లుగా డ్రగ్స్ డిపార్ట్మెంట్, పీసీబీలో ఉన్న అధికారులకు స్థానచలనం కల్పించాలని డిమాండ్చేశారు. తెలంగాణ ప్రభుత్వం సహేతుకమైన దృష్టితో ఆలోచించి చిన్న కంపెనీలకు అండగా ఉండి తెలంగాణ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టూడెంట్ వింగ్ ఓయూ ప్రెసిడెంట్ వేల్పుల సంజయ్, బీసీ స్టేట్ కోఆర్డినేటర్ జి. నర్సింహరావు, జంతుక శంకర్, రవీంద్ర చారి, ప్రకాశ్, యాకయ్య, రాజేందర్యాదవ్, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలపై
# కలెక్టర్ల మీటింగ్
### ఎజెండా సిద్ధం చేసిన కాంగ్రెస్

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**

ధరణి కమిటీ ఈ నెల 24న కలెక్టర్లతో సమావేశం నిర్వహించనుంది. ఇందు కోసం ఆరు ప్రధాన అజెండాలు సిద్ధం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ధరణి సమస్యల పరిష్కారానికి ఏర్పాటైన కమిటీ మరో కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ నెల 24న ఉదయం పది గంటలకు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది. ఈ సమావేశంలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులు, పెండింగ్కు గల కారణాలు, వాటి పరిష్కారానికి చర్యల గురించి చర్చిస్తారు. నిషేధిత ఆస్తులకు సంబంధించిన సమస్యలు, సెక్షన్ 22 ఏ జాబితాపై చర్చిస్తారు. జాబితాను సరిదిద్దడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. తాత్కాలిక ల్యాండ్ ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కరించబడిన కేసులు - అనుభవాలు, ముందుకు వెళ్లే మార్గాలను సమావేశంలో చర్చిస్తారు. సాదాబైనామా దరఖాస్తుల స్థితిని పరిశీలిస్తారు. ఆర్ఎస్ఆర్ , స్వెటర్ మిస్ మ్యాచ్కు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేస్తారు. ఆర్వోఆర్ చట్టం, వివిధ స్థాయిలలోని రెవెన్యూ అధికారుల పనితీరు, వివిధ అధికారుల మధ్య ముఖ్యంగా తహశీల్దార్, ఆర్డీవో, జేసీ అధికారాల పంపిణీలో మార్పుల గురించి చర్చిస్తారు. భూమి రిజిస్ట్రేషన్లలో సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తారు. ఇనామ్, జాగీర్ సహా ఇతర చట్టాల కింద భూ వివాదాలు, సమస్యలు, కేసులు, పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించే మార్గాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్లో చర్చిస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూ సమస్యలపై ఫోకస్ చేస్తారు. రెవెన్యూ అటవీ వివాదాలపై చర్చిస్తారు. ఎండోమెంట్, వక్ఫ్ భూముల సమస్యలపై దృష్టి సారిస్తారు. మెరుగైన భూపరిపాలన కోసం రెవెన్యూ పరిపాలనలో మార్పులపై కూడా కలెక్టర్లతో చర్చించే అవకాశం ఉంది. తెలంగాణలో భూ సమస్యలను పరిష్కరించాలంటే ధరణి సాఫ్ట్ వేర్ను మార్చితే సరిపోదని, చట్టాలను కూడా మార్చాల్సి ఉంటుందని ధరణిపై నియమించిన కమిటీ గతంలో అభిప్రాయపడింది. ధరణి సాఫ్ట్ వేర్కు సంబంధించి మాడ్యూల్స్ ఎలా పనిచేస్తున్నాయో కమిటీ తెలుసుకుంది. దరఖాస్తు నుంచి పరిష్కారం వరకు ఏయే దశల్లో సాఫ్ట్ వేర్ ఎలా పనిచేస్తోందో కమిటీ గత సమావేశాల్లో తెలుసుకుంది. బాధ్యతలన్నీ కలెక్టర్లకు అప్పగించడం వల్ల వస్తున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కలుగుతున్న ఇబ్బందులు, చట్టపరంగా చేయాల్సిన మార్పులపై కమిటీ త్వరలో నిర్ణయం తీసుకోనుందని సమాచారం.



## పురుషులతో సమానంగా
# మహిళలకు వేతనాలు

- మహిళలకు కేరళ ప్రభుత్వం శుభవార్త
- సార్వత్రిక ఎన్నికల వేళ కీలక నిర్ణయం
- కేరళ సీఎం పినరయి విజయన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో జెండర్ ఆడిట్ నిర్వహిస్తామని, పురుషులతో సమానంగా మహిళలకు వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురువారం రాష్ట్రంలోని మహిళలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడిన విజయన్.. ఉద్యోగ పరిస్థితులు మహిళలకు మరింత అనుకూలంగా ఉండేలా చూడాలన్నారు. 'ఇప్పటివరకు మహిళలకు విద్య అందించడానికే ప్రాధాన్యత ఉండేది. ఇక నుంచి వారిని ఉద్యోగ జీవితంలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. ఉద్యోగాలు మహిళలకు అనుకులంగా ఉండేలా చూడాలి. అందుకోసం పని ప్రదేశాల్లో జెండర్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుంది. పురుషులతో సమానంగా వారికి వేతనం అందే హామీ ఇస్తున్నానని' పినరయ్ విజయన్ వివరించారు.

## తాగు నీటి సరఫరాకే
# తొలి ప్రాధాన్యం

- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ
- సాగర్ నుంచి ఏపీ సాగు నీరు తరలించకుండా చూడాలి
- తాగు నీటి విడుదలకు కేఆర్ఎంబీకి లేఖ రాయండి
- నిరుపయోగంగా నీటి వనరులను పునరుద్ధరించాలి
- కీలక శాఖల ఆఫీసర్లు సమన్వయంతో మెలగాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశం

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**

వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్స్టోరేజీకి చేరుకున్న నేపథ్యంలో తాగు నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీ ఉత్తమ్కుమార్ రెడ్డి, శ్రీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల అధికారులతో ఈరోజు సమీక్ష నిర్వహించారు. తొలుత రాష్ట్రంలో జలాశయాల్లో నీటి నిల్వలు, తాగు నీటికి అవసరమైన నీటి పరిమాణంపై అధికారులు గణాంకాలు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పందిస్తూ నగరాలు/పట్టణాలు, పల్లెలు,తండాలు, గూడేలు, ఎస్సీ కాలనీలు అనే తేడా లేకుండా ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీరు అందేలా సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి కోసమంటూ నాగార్జున సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ 9 టీఎంసీలకుపైగా నీరు తీసుకుపోతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అంత పెద్ద మొత్తంలో తాగు నీరు ఎక్కడ వినియోగిస్తున్నారని, సరైన గణాంకాలు తీసుకొని ఇతర అవసరాలకు నీరు తీసుకుపోకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగు నీటికి నీరు తీసుకోవాలంటే కృష్ణా నది యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) లేఖ రాయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఎంత నీరు అవసరమో సమగ్రంగా సమీక్షించి వెంటనే కేఆర్ ఎంబీకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో ఏప్రిల్ నెలాఖరు, మే నెలలో వచ్చిన వర్షాలతో జూరాలకు నీరు రావడంతో ఇబ్బంది రాలేదని, లేకుంటే నారాయణపూర్ జలాశయం నీరు విడుదల కోరుతూ కర్ణాటకను అభ్యర్థించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో ఎప్పుడైనా అలా తీసుకున్నారా అని ముఖ్యమంత్రి ప్రశ్నించగా మూడేళ్ల క్రితం తీసుకున్నామని తెలిపారు. అయితే దానిని చివరి అవకాశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ముందుగా కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సూచించారు. నూతన పథకాలు వచ్చిన తర్వాత గతంలో ఉన్న అనేక నీటి వనరులను వదిలేశారని, ప్రస్తుతం వాటిని వినియోగంలోకి తెచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా కాగ్నా నదిని ముఖ్యమంత్రి ఉదాహరించారు. కాగ్నా నుంచి తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు నీరు వినియోగించుకునే అవకాశం ఉందని, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత దానిని వదిలేశారని, అటువంటివి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. అలాగే అవసరమైన చోట తాగు నీటి బోర్లు, బావులు, మోటార్లకు మరమ్మతులు చేయించాలని, ఇందుకు ఎమ్మెల్యేలకు కేటాయించిన ఏసీడీపీ నిధుల నుంచి రూ.కోటి, అవసరమైతే అంతకన్నా ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. తాను ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించినప్పుడు అనేక గ్రామాల్లో తాగు నీటి సరఫరా లేదని, మిషన్ భగీరథ ద్వారా 99 శాతం ఇళ్లకు నీళ్లు ఇచ్చామని గత ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు ఇచ్చినందునే జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి నిధులు రావడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గొప్పలకు పోయి తప్పుడు నివేదికలు ఇవ్వవద్దని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ నివేదికలు కేంద్రానికి పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జూలై నెలాఖరు వరకు ఎక్కడ తాగు నీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు ఆయా జిల్లాల్లో ఉన్న నీటి వనరులు, అవసరమైన తాగు నీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో రెండు రోజుల్లో సమీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కదిలొచ్చిన వరాల తల్లి సమ్మక్క

**మేడారం, విశాల భారతి:**

మేడారం మహా జాతర అత్యంత కోలాహలంగా సాగుతోంది. సమ్మక్కసారలమ్మల నామస్మరణతో కీకారణ్యం పులకించిపోతోంది. అశేష జనవాహినికి అభయమిచ్చేందుకు ఆదివాసీల ఇలవేల్పు సమ్మక్క చిలకలగుట్ట నుంచి గద్దెలపైకి చేరుకుంది. సమ్మక్క తల్లి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. మేడారం మహా జాతరలో అత్యంత కీలకఘట్టం సమ్మక్క ఆగమనమే. సమ్మక్క ఆగమనం కోసం ఉదయమే ఏర్పాట్లు మొదలయ్యాయి. పూజారులు అడవి నుంచి వెదురు వనం, అడెరాలు తెచ్చి గద్దెపై ఉంచారు. సాయంత్రం ప్రధాన పూజారి నేతృత్వంలో పూజారుల బృందం చిలుకలగుట్ట అడవికి వెళ్లింది. అక్కడి నుంచి గుట్టుపైకి ప్రధాన పూజారి ఒక్కరే వెళ్లారు. అక్కడ పూజా తంతు అంతా ఆనవాయితీ ప్రకారం గోప్యంగా సాగింది. ఆ తర్వాత తల్లిని తీసుకొని కిందికి దిగారు. సమ్మక్క గద్దెలపైకి రాగానే జిల్లా ఎస్పీ గౌరవసూచకంగా గాల్లో కాల్పులు జరపడం ఆనవాయితీగా వస్తోంది. సమ్మక్క రాకను సూచించే ఈ శబ్దంతో ఒక్కసారిగా చిలకలగుట్ట ప్రాంతం భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. ప్రభుత్వం తరపున మంత్రి సీతక్క స్వాగతం పలికారు. వరాలు తీర్చే తల్లి రాక కోసం తనువెల్లా కళ్లు చేసుకొని ఎదురు చూసిన యావత్ భక్తకోటి.. ఆమె గుట్ట దిగగానే జేజేలు పలికారు. సమ్మక్కను చిలకల గుట్ట నుంచి దాదాపు 2 కిలో మీటర్ల పొడవునా డోలు వాద్యాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. డప్పు చప్పుళ్లు, డోలు వాద్యాలు మారుమోగుతుంటే అడవిని వీడి సమ్మక్క జనం మధ్యకు వచ్చి గద్దెలపైకి చేరింది. తొలిరోజు వనదేవతల గద్దెలపైకి రావడం ఆద్యంతం సందడిగా సాగింది. కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారిని ఆదివాసీ పూజారులు డోలు వాయిద్యాలతో తోడ్కొని వచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులనూ గద్దెలపై కొలువుదీర్చారు. ఇక గద్దెలపైన కొలువైన వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. జంపన్నవాగు జనసంద్రమైంది. కీకారణ్యం కోలాహలంగా మారింది. ఇది జనమా - వనమా అనట్లు మేడారం అభయారణ్యం మొత్తం జనారణ్యంగా మారిపోయింది. ఎడ్ల బండ్ల నుంచి మొదలుకొని హెలికాప్టర్ల వరకు మేడారానికి కదిలారు. అశేష జనవాహినితో కీకారణ్యం కొత్త శోభను సంతరించుకుంది. భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలాచరిస్తూ ఎత్తుబంగారాలు, ఒడిబియ్యం సమర్పిస్తున్నారు. సల్లంగా సూడు తల్లీ అంటూ శరణు ఘోషలతో దిక్కులు పిక్కటిల్లుతున్నాయి. ఇక జాతరలో మూడోరోజు గద్దెలపైన తల్లులంతా కనిపించడంతో భక్తులు ఆనందానికి అవధులు ఉండవు.





విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# నేతన్నలకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్

- పవర్ లూమ్ నేత కార్మికులకు భారీ ఊరట
- విద్యుత్ రాయితీని ప్రకటించిన ప్రభుత్వం
- యూనిట్‌కు 94 పైసలు రాయితీ



ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులకు శుభవార్త చెప్పింది. పవర్ లూమ్ చేనేతలకు భారీ ఊరటను కలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. పవర్ లూమ్‌లకు విద్యుత్ సబ్సిడీని ఇస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. యూనిట్‌కు 94 పైసలు రాయితీని ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.1 నుంచి 6 పైసలకి తగ్గించింది. పవర్ లూమ్స్ నిర్వహించే చేనేతలకు మేలు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల పవర్ లూమ్స్ మగ్గాల ద్వారా చీరలను నేసే నేతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీవ్యాప్తంగా పలుచోట్ల పవర్ లూమ్స్ ద్వారా చీరలను తయారుచేస్తున్నారు. ముఖ్యంగా ధర్మవరం, హిందూపురం ప్రాంతాల్లో పవర్ లూమ్స్ మగ్గాలు అధికంగా ఉన్నట్లు అంచనా. అయితే హ్యాండ్ లూమ్స్ వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి రాయితీలు అందుతున్నాయని, తమను కూడా పట్టించుకోవాలంటూ పవర్ లూమ్ చేనేతలు కోరుతున్నారు, విద్యుత్ రాయితీ కల్పించాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే యూనిట్‌కు 94 పైసలు రాయితీ కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చేనేత మగ్గంపై నేసే చీరలను హ్యాండ్ లూమ్స్ అని, విద్యుత్ సాయంతో నడిచే యంత్రాలతో తయారుచేసే చీరలను పవర్ లూమ్స్ అని పిలుస్తుంటారు. చేనేత మగ్గంపై ఖరీదైన చీరను నేస్తే మగ్గం యజమాని నుంచి నేత కార్మికుడికి క్వాలిటీ ప్రకారం కూలి డబ్బులు అందుతూ ఉంటాయి. నాణ్యత ప్రకారం అది ఐదువేల వరకూ ఉండే అవకాశం ఉంది. ఇలా నేసిన చీరను పెట్టుబడి, కూలి, రవాణా ఖర్చులు కలిపి ఒక్కో చీరను 13 వేల నుంచి 15 వేలకు అమ్ముతూ ఉంటారు. ఇక మెట్రో నగరాల్లో అయితే వీటి ధర పాతిక వేల వరకూ కూడా ఉంటుంది. అయితే ఇదే చీరను పవర్ లూమ్ ద్వారా తయారు చేస్తే.. కూలీ 1500 వరకూ ఇస్తారు. అలాగే ఈ చీరను ఏడు వేల నుంచి 9 వేల వరకూ విక్రయిస్తుంటారు. అయితే పవర్ లూమ్ యంత్రాలకు విద్యుత్ ఛార్జీలు ఎక్కువగా వస్తున్నాయని, సబ్సిడీ కల్పించి తమను ఆదుకోవాలంటూ గతకొంతకాలంగా పవర్ లూమ్ కార్మికులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఊరట కల్గిస్తూ ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# సీఎం జగన్ ప్రాణాలకు ముప్పు

- నక్సల్స్, టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉందంటూ నిఘా నివేదిక
- ముఖ్యమంత్రికి అత్యంత భద్రత కల్పించాలని సిఫారసు
- రెండు హెలికాప్టర్లు సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాణాలకు ముప్పు ఉందంటూ ఇంటెలిజెన్స్ డీజీపీ నివేదిక ఇచ్చారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల నుంచి సీఎం జగన్ కు ప్రాణహాని ఉందని ఆ నివేదికలో పేర్కొన్నారు. సీఎం జగన్ కు అత్యంత కట్టుదిట్టమైన భద్రత కల్పించాల్సి ఉందని డీజీపీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో సీఎం జగన్ పర్యటనల కోసం రెండు హెలికాప్టర్లను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఒక హెలికాప్టర్ ను విజయవాడలో, మరో హెలికాప్టర్ ను విశాఖలో అందుబాటులో ఉంచనున్నారు. మరి కొన్ని వారాల్లో ఏపీ ఎన్నికలకు వెళుతున్న నేపథ్యంలో ఈ నివేదిక ప్రాధాన్యత సంతరించుకుంది.

# వాలంటీర్లే పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవాలి

- మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు
- వాలంటీర్ అంటే సర్వీస్ రూల్స్ ఏమీ లేవన్నారు
- మంత్రి వ్యాఖ్యలపై దుమారం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో అవసరమైతే వాలంటీర్లే బూత్ ఏజెంట్లుగా పోలింగ్ కేంద్రాల్లో కూర్చోవాల్సి వస్తుందని బాంబ్ పేల్చారు. శ్రీకాకుళం జిల్లా గార మండలం అంపోలులో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఎన్నికల సంఘం కొందరు దివ్యాంగులు, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఇస్తుందని.. వాలంటీర్లు వారికి సాయం చేయాలన్నారు. వారితో బ్యాలెట్ కోసం దరఖాస్తులు పెట్టించాలని.. వాలంటీర్లు చేస్తున్న సేవకు, ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ఏ వృద్ధుడూ కృతజ్ఞత లేకుండా ఉండరన్నారు. ఈ ప్రభుత్వం పడిపోయిన రోజునే రాష్ట్రంలో వేలాది మంది గుండె ఆగి చనిపోతారని.. 'మనపై కోపంగా ఉన్న కొందరు ఏదో విధంగా వారి ఓట్లు వేయాలని చూస్తున్నారు' అన్నారు. అలాంటివి కుదరదు.. అవసరమైతే బూత్ ఏజెంట్లుగా లోపల వాలంటీర్లే కూర్చోవాల్సి వస్తుందన్నారు. వారికి అడ్డేమీ లేదు.. వాలంటీర్ అంటే సర్వీస్ రూల్స్ ఏమీ లేవన్నారు. ఆ దిశగా తాము ఆలోచిస్తున్నామని.. ఎవరికి ఓటు వేయాలనేది వాలంటీర్లు చెప్పకపోతే ఎవరు చెబుతారన్నారు. రాజ్యాంగం అభిప్రాయం ఎవరికీ చెప్పొద్దని ఎక్కడైనా చెప్పిందా? వాలంటీర్లకే కాదు.. ఉద్యోగులకు కూడా చెప్పలేదన్నారు. ఏ ప్రభుత్వం మంచిదో ఎవరైనా చెప్పొచ్చని.. వాలంటీర్లు శక్తివంతులుగా ఎదిగారు కాబట్టి వారు చెప్పే పార్టీకి జనం ఓటేస్తారని కొందరు బెదిరించే పని చేస్తారన్నారు. ఏ ప్రతిఫలం ఆశించని వ్యక్తులు వాలంటీర్లు.. ఏ వృత్తి అయినా పదిమంది గుర్తిస్తేనే సంతృప్తి లభిస్తుందన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు పాలకుడి ఆలోచనకు అనుగుణంగా పాలన ఉంటుందన్నారు. సీఎం వైఎస్ జగన్ వయసులో తక్కువ ఉండవచ్చు.. కానీ, పాలనపై క్లారిటీ ఉందన్నారు. చంద్రబాబుకు అవకాశం ఇస్తే ఏం చేశారన్నారు. గత టీడీపీ పాలనలో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని.. కలెక్టర్లే జన్మభూమి కమిటీకి వెళ్లి కలవమని చెప్పేవారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు స్వతంత్ర సమరయోధులు కాదు.. కోపం వస్తే రేషన్ కార్డ్ తీసేసేవారన్నారు.

# టీడీపీకి ఎన్డీయేలో చేరేందుకు ఆహ్వానం



- అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు
- తెలుగుదేశం-జనసేన కలిసి పోటీ
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడమే ముఖ్యం

ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికార ప్రతిపక్షాలు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారే వచ్చే ఎన్నికల్లో అధికారం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే తాము ఒంటరిగానే పోటీచేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తెలుగుదేశంజనసేన కలిసి వెళ్తున్నట్లు ప్రకటించాయి. అయితే తమతో పాటు భారతీయ జనతాపార్టీ కూడా కలిసివచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు రెండు పార్టీల నేతలు చెప్పుకొస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార వైసీపీని గద్దె దించడమే తమ లక్ష్యం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేపదే చెప్పుకొస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీ అధికారంలోకి రాకూడదని, అందుకే పొత్తులతో ముందుకెళ్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడం వల్ల వైసీపీకి మళ్లీ అధికారం దక్కుతుందని అంటున్నారు. ఇప్పటికే తెలుగుదేశంజనసేన పార్టీలు క్షేత్ర స్థాయిలో కలిసి ముందుకెళ్తున్నాయి. రెండు పార్టీల నేతలు సమన్వయంతో ముందుకెళ్లేలా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ కమిటీలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని స్థానాల్లో మినహా మిగిలిన చోట్ల రెండు పార్టీల నేతల మధ్య ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకెళ్తున్నారు. మరోవైపు బీజేపీతో పొత్తు అంశం కీలకంగా మారింది. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయిన తర్వాత స్తబ్దత నెలకొంది. అసలేం జరుగుతుందో మూడు పార్టీల కేడర్‌కు అర్థం కాక గందరగోళంలో ఉన్నారు. ఇప్పటికే జనసేన ఎన్డీఏలో భాగస్వామిగా ఉండగా టీడీపీ చేరుతుందో లేదో అనే సందిగ్ధం కూడా నెలకొంది. ఇలాంటి సమయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ఎన్డీఏలో చేరాలని తమకు ఆహ్వానం అందిందన్నారాయన. అందుకే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లారని చెప్పుకొచ్చారు. త్వరలోనే అన్ని అంశాలపై స్పష్టత వస్తుందని అచ్చెన్నాయుడు చెప్పారు. దీంట్లో ఎలాంటి దాపరికం లేదన్నారు.

# కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అరెస్ట్

- చలో సచివాలయం చేపట్టిన కాంగ్రెస్
- అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు
- చేతికి గాయాలు





**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేశారు. కొండవీటి ఎత్తిపోతల వద్ద షర్మిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వ్యాన్ ఎక్కించిన పోలీసులు అక్కడి నుంచి తీసుకెళ్లారు. మెగా డీఎస్సీ కావాలంటూ ఏపీ కాంగ్రెస్ పార్టీ చలో సచివాలయానికి పిలుపునిచ్చింది. అందులో భాగంగా వైఎస్ షర్మిల మిగతా నాయకులతో కలిసి ఆంధ్రరత్న భవన్ నుంచి సచివాలయంవైపు వెళ్తుండగా.. కొండవీటి ఎత్తిపోతల వద్ద షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు .

దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలోనే పోలీసులకు, కాంగ్రెస్ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం షర్మిలతో పాటు పలువురు కాంగ్రెస్ లీడర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షర్మిలను మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అయితే అరెస్ట్ చేసే సమయంలో షర్మిల చేతికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ ప్రభుత్వం మీద షర్మిల విరుచుకుపడ్డారు. ఇవాళ జరిగిన ఘటనతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మ క్షోభిస్తుందన్న వైఎస్ షర్మిల.. ఈ ఘటనపై విజయమ్మ కూడా బాధపడుతుందని అన్నారు. వైఎస్ఆర్ బిడ్డ పోరాటం నిరుద్యోగుల కోసమేనన్న షర్మిల.. సచివాలయంలో వినతిపత్రం ఇవ్వడానికి కూడా స్వేచ్ఛ లేదని మండిపడ్డారు. ఏపీలో జర్నలిస్టులకు స్వేచ్ఛలేకుండా పోయిందని విమర్శించారు. సచివాలయానికి సీఎం రాడని.. మంత్రులు, అధికారులు కూడా రారంటూ మండిపడ్డారు. వీళ్లకు పాలన చేతకాదనడానికి ఇదే నిదర్శనమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లకు ఏదీ చేతకాదనీ.. బిడ్డలు ఆత్మహత్య చేసుకుంటుంటే కనీసం నోటిఫికేషన్ లు ఇవ్వడం చేతకాలేదని ఆరోపించారు. ఒక ఆడబిడ్డ అని చూడకుండా ఈ విధంగా ప్రవర్తించడం పాపమన్నారు షర్మిల.




# టీడీపీ వర్సెస్ వైసీపీ
# కండోమ్ ప్యాకెట్ల లొల్లి

- ఎన్నికల ముంగిట వేడెక్కిన ఏపీ రాజకీయం
- కండోమ్ ప్యాకెట్లనూ వాడేస్తున్న పార్టీలు
- మరీ ఈ స్థాయికి దిగజారాలా అంటున్న జనం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాజకీయాలు హుందాగా ఉండాలనేది ఒకప్పటి మాట. రాజకీయం కోసం దేన్నీ వదలొద్దనేది నేటి మాట. సోషల్ మీడియా వచ్చాక.. పాలిటిక్స్‌లో చాలా మార్పులొచ్చాయి. తమ గురించి తాము ప్రచారం చేసుకోవడానికే కాకుండా.. ప్రత్యర్థిపై ఆరోపణలు గుప్పించడానికి పార్టీలు సోషల్ మీడియాను వాడేస్తున్నాయి. ఎన్నికలు దగ్గరలో ఉన్న ఏపీలోనైతే.. కుక్క పిల్ల.. సబ్బు బిళ్ల.. అగ్గిపుల్లా.. కాదేదీ కవితకు అనర్హం అన్న శ్రీ శ్రీ స్ఫూర్తితో.. వైఎస్సార్సీపీ, టీడీపీ కండోమ్ ప్యాకెట్లను కూడా తమ రాజకీయాలకు వాడేస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వైఎస్సార్సీపీ గుర్తుతో ఉన్న కండోమ్ ప్యాకెట్ గురించి టీడీపీ సోషల్ మీడియాలో పోస్టు చేస్తే.. టీడీపీ సింబల్ ఉన్న కండోమ్ ప్యాకెట్ గురించి వైఎస్సార్సీపీ ఓ వీడియోను బయటపెట్టింది. కండోమ్ ప్యాకెట్లను తమ ప్రత్యర్థి పార్టీల కేడర్ ఓటర్లకు పంచిపెడుతున్నారని ఒక పార్టీపై మరో పార్టీ ఆరోపణలు గుప్పించుకుంటున్నాయి. అమ్మఒడి పథకం కింద ఏపీ ప్రభుత్వం బడికెళ్తున్న పిల్లల తల్లులకు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం చేస్తున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే.. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మఒడి ఇస్తామని టీడీపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో అమ్మఒడి పథకానికి లబ్ధిదారుల సంఖ్య తగ్గించడం కోసం టీడీపీ కండోమ్ ప్యాకెట్లను పంచిపెడుతోందని ఇద్దరు మాట్లాడుకోవడాన్ని వైఎస్సార్సీపీ షేర్ చేసిన వీడియోలో గమనించొచ్చు. 'తమ పార్టీ ప్రచారం కోసం టీడీపీ చివరికి ప్రజలకు కండోమ్‌లు కూడా పంపిణీ చేస్తోంది. ఇదెక్కడి ప్రచార పిచ్చి? నెక్స్ట్ వయాగ్రాలు కూడా పంచుతారేమో? కనీసం అక్కడితోనైనా ఆగుతారా? లేకపోతే మున్ముందు ఇంకా దిగజారుతారా?'' అని చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్‌లను వైఎస్సార్సీపీ ప్రశ్నించింది. 'పబ్లిసిటీ కోసం ఎక్కడపడితే అక్కడ ఫొటోలు కనిపిస్తున్నాయి. అయ్యా.. ఈమాదిరిగా పబ్లిసిటీ చేసుకోవడం చూస్తుంటే శవాల మీద చిల్లర ఏరుకుంటున్నట్టుగా లేదా.. నీకన్నా దౌర్భాగ్యుడు ఎవడైనా ఉంటాడా?' అంటూ జగన్ గతంలో చంద్రబాబు నాయుణ్ని విమర్శించిన ఆడియోతో.. వైఎస్సార్సీపీ గుర్తు ఉన్న కండోమ్ ప్యాకెట్ల వీడియో టీడీపీ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. సిద్ధం..సిద్ధం అంటూ కేకలు పెట్టేది ఇందుకా? ఇలాంటి నీచపు ప్రచారాలు చేసే బదులు శవాల మీద చిల్లర ఏరుకోవచ్చు కదా వైఎస్సార్సీపీ? అంటూ జగన్ పార్టీపై టీడీపీ సెటైర్లు వేసింది. రాజకీయ పార్టీలు ప్రజల కోసం ఏం చేస్తాం.. రాష్ట్రాభివృద్ధి కోసం ఏం చేస్తామో చెప్పుకోవాలి. అంతే కానీ కండోమ్‌లను సైతం వదలకుండా ప్రచారం చేయడం జుగుప్స కలిగిస్తోంది. ఈ రాజకీయం ఎటు పోతుందో అని ఆంధ్రా జనాలు ముక్కున వేలుసుకుంటున్నారు.

# నాగబాబు కుమార్తె నిహారిక పొలిటికల్ ఎంట్రీ..?

- చిరంజీవి పోటీ చేసిన స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ!
- నిహారిక పోటీ విషయమై వరుణ్ తేజ్ క్లారిటీ
- కాపు సామాజిక వర్గపు ఓటర్లు అధికంగా ఉన్న చోట నుంచి పోటీ



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు కుమార్తె కొణిదెల నిహారిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతోందా.. గతంలో చిరంజీవి ఎమ్మెల్యేగా గెలిచిన తిరుపతి నుంచి నిహారిక 2024 అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవనుందా.. కాపు సామాజిక వర్గపు ఓటర్లు అధికంగా ఉన్న ఆ నియోజకవర్గమైతే నిహారిక గెలుపు ఖాయమా.. ఇలాంటి వార్తలు ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పడింది. నిహారిక సోదరుడు, నాగబాబు తనయుడు వరుణ్ తేజ్ దీనిపై క్లారిటీ ఇచ్చారు. వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆపరేషన్ వాలంటైన్ మార్చి ఒకటో తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది . ఈ క్రమంలో ఏపీ వ్యాప్తంగా చిత్రయూనిట్ ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే గురువారం రాజమండ్రిలో పర్యటించిన హీరో వరుణ్ తేజ్.. ఎన్నికల్లో ప్రచారం, వచ్చే ఎన్నికల్లో తన కుటుంబ సభ్యుల పోటీపై క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ గురించి కుటుంబంలోని పెద్దల నిర్ణయమే తమ నిర్ణయమని వరుణ్ తేజ్ అన్నారు. అలాగే ప్రచారం విషయంలోనూ కుటుంబంలోని పెద్దదే ఫైనల్ నిర్ణయమని చెప్పారు. నాన్న, పెదనాన్న, బాబాయ్ ఏది చెప్తే తామంతా అదే పాటిస్తామని స్పష్టం చేశారు. అవసరం అయితే వచ్చే ఎన్నికల్లో ప్రచారం చేస్తామన్న వరుణ్ తేజ్.. ఏ నిర్ణయమైనా పెద్దవాళ్లు తీసుకుంటారని చెప్పుకొచ్చారు. అనకాపల్లిలో నాగబాబు తరుపున ప్రచారం చేసే విషయంలోనూ ఇంట్లో వాళ్లు ఎలా చెప్తే అలా నడుచుకుంటామని అన్నారు. ఇక తిరుపతి నుంచి నిహారిక పోటీ చేస్తుందనే వార్తల మీద కూడా వరుణ్ తేజ్ స్పందించారు. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదనీ.. అదంతా ఒట్టి ప్రచారమని కొట్టి పారేశారు. దీంతో మెగా ఫ్యాన్స్ ఉసూరుమంటున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి. నాగబాబు, పవన్ కళ్యాణ్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. చిరంజీవి తిరుపతి నుంచి ఓసారి పోటీ చేసి గెలుపొందగా.. పవన్ కళ్యాణ్ పోటీ చేసిన రెండు చోట్ల ఓటమి పాలయ్యారు. ఇక మెగా బ్రదర్ నాగబాబు ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. అయితే ఈ సారి ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌తో పాటు నాగబాబు కూడా బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి.



# జనసేనలోకి మాజీ మంత్రి

- జనసేనలోకి మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు
- జనసేనలో చేరనున్నట్లు ప్రకటన
- నర్సాపురం సీటును ఆశిస్తున్న కొత్తపల్లి సుబ్బారాయుడు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాజకీయ పార్టీల నేతలు అటూ ఇటూ కండువాలు మార్చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేనలో చేరనున్నట్లు ప్రకటించారు. గురువారం తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కొత్తపల్లి సుబ్బారాయుడు.. త్వరలోనే జనసేనలో చేరనున్నట్లు వెల్లడించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చడంతోనే ఆ పార్టీలో చేరనున్నట్లు కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు.సొంత ప్రయోజనాలు ఆశించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. సొంత డబ్బులతో కౌలు రైతులకు ఆర్థిక సాయం చేశారని గుర్తు చేశారు. అమరావతి విషయంలోనూ పవన్ గొప్ప పోరాటం చేశారనీ, ప్రత్యేక హోదా, రైల్వే జోన్ కోసం పోరాటం చేశారని అన్నారు. పవన్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడినై ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సుబ్బారాయుడు ప్రకటించారు. మరోవైపు కొత్తపల్లి సుబ్బారాయుడు గతంలో ప్రజారాజ్యం పార్టీలో పని చేశారు. తొలుత తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆయన 1989, 1994, 1999, 2004లో టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ సమయంలో మంత్రిగానూ పనిచేశారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరిన ఆయన.. నాటి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 2014లో తిరిగి టీడీపీలోకి వచ్చిన కొత్తపల్లి సుబ్బారాయుడు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గానూ పనిచేశారు. ఇక 2019లో వైసీపీలో చేరారు. అయితే స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజుతో విభేదాలు తలెత్తడంతో వైసీపీని వీడిన ఆయన.. తాజాగా జనసేన పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. అయితే నర్సాపురం నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలనే ఆలోచనలో కొత్తపల్లి సుబ్బారాయుడు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం టీడీపీలోకి వెళ్దామని నిర్ణయించుకున్నప్పటికీ.. పొత్తులో ఈ సీటు జనసేనకు రావచ్చనే అంచనాతో పవన్ పార్టీలోకి వెళ్లినట్లు సమాచారం. అయితే నర్సాపురం సీటు కోసం ఇప్పటికే జనసేన నుంచి బొమ్మిడి నాయకర్, టీడీపీ నుంచి మాధవ నాయుడు, ఎన్నారై కొవ్వలి నాయుడు రేసులో ఉన్నారు. తాజాగా సుబ్బారాయుడు ఎంట్రీతో సీటు పైన చర్చ మొదలైంది. అయితే కొత్తగా వచ్చే వారికి టికెట్లు ఇవ్వద్దని జనసేన శ్రేణులు అధినేతకు విజ్ఞప్తి చేస్తున్నాయట. టికెట్ షరతులు పెట్టి పార్టీలో చేరాలని వస్తే ఆలోచించాలని పవన్ కళ్యాణ్‌కు సూచిస్తున్నారట.




# గుడివాడ అమర్‌నాథ్‌కు కోడి గుడ్లతో అభిషేకం

- గుడివాడ అమర్‌నాథ్ మీద టీఎన్ఎస్ఎఫ్ నేతల ఫైర్
- విశాఖలో కోడిగుడ్లతో అభిషేకం చేసిన విద్యార్థులు
- పోస్టర్ మీద కోడిగుడ్లు విసురుతూ నినాదాలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర రాజకీయాలు వేడిపుట్టిస్తున్నాయి. పార్టీల మధ్య మాటల తూటాలు, డైలాగులు, పవర్ ఫుల్ పంచులతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడముందే హీటెక్కిస్తున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఏపీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మధ్య ఇటీవల మాటల యుద్ధం నడిచింది. ఈ నేపథ్యంలో నారా లోకేష్‌కు మద్దతుగా తెలుగు విద్యార్థి విభాగం రంగంలోకి దిగింది. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పోస్టర్‌కు గుడ్లతో అభిషేకం చేసింది. విశాఖపట్నంలో నిరసన తెలిపిన తెలుగు విద్యార్థి విభాగం.. అమర్‌నాథ్ పోస్టర్ మీద కోడిగుడ్లు విసిరికొట్టారు. ఇక వీరి ఆగ్రహానికి కారణమేంటంటే.. ఇటీవల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలే. దీంతో మా నారా లోకేష్‌ను అంత మాటంటావా అంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశపడిపోయారు. అమర్‌నాథ్ పోస్టర్ మీద కోడిగుడ్లు విసిరి కొట్టి తమ కోపాన్ని ప్రదర్శించారు. ఐటీశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదే సమయంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మీద సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న అమర్‌నాథ్.. అదే పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మీద ఇష్టానుసారం మాట్లాడుతున్నారని అన్నారు. ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఇంకోసారి ఇష్టానుసారం మాట్లాడితే ఇప్పుడు ట్రైలర్ మాత్రమే చూశారని.. 2024లో గుడివాడ గుడ్డు పగులుతుందంటూ హెచ్చరించారు. ఐటీ మంత్రిగా గుడివాడ అమర్‌నాథ్ ఏపీకి ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. తీసుకొచ్చిన కంపెనీల వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగి వాట్సప్ చేయగలరా అని తెలుగు విద్యార్థి విభాగం నేతలు ప్రశ్నించారు. గుడివాడ అమర్‌నాథ్ పేకాటలో జోకర్ లాంటి వాడంటూ ఎద్దేవా చేశారు. అయితే ఈ వివాదానికి కారణం నారా లోకేష్ శంఖారావం సభతో మొదలైంది. ఉత్తరాంధ్ర జిల్లాలో శంఖారావం సభలు నిర్వహిస్తూ వస్తున్న లోకేష్.. ఈ క్రమంలోనే అనకాపల్లిలో ఇటీవల శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మీద లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. భూ కబ్జాలు చేశారంటూ విమర్శించారు. ఇక గుడ్డు లాజిక్‌తో అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్ పరువు తీశారంటూ తప్పుబట్టారు. అందుకే గుడివాడ అమర్‌నాథ్‌కు కోడిగుడ్డు అవార్డు ఇస్తున్నానని.. గుడ్డును గిఫ్టుగా పంపుతున్నానని చెప్పారు. అయితే నారా లోకేష్ ఆరోపణలకు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సైతం అదే రీతిలో బదులిచ్చారు. మట్టికుండలో పప్పును తీసుకుని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఉత్తరాంధ్రలో పండిన ఈ పప్పును నారా లోకేష్‌కు రిటర్న్ గిఫ్టుగా పంపుతున్నట్లు ప్రకటించారు. అయితే ఇదేమీ ముద్దపప్పు కాదనీ.. ఇందులో ఉప్పు కారం కూడా కలిపానంటూ కాస్త ఘాటు విమర్శలే చేశారు. ఈ విమర్శలే తెలుగు తమ్ముళ్లకు కోపం తెప్పించాయి. ఈ నేపథ్యంలోనే విశాఖలో టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు అమర్‌నాథ్ దిష్టిబొమ్మను కోడిగుడ్లతో కొట్టి నిరసన తెలిపారు. లోకేష్ జోలికొస్తే ఇప్పుడు గుడ్డు పగిలింది.. 2024 ఎన్నికల్లో గుడ్డు పగులుతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



నల్గొండ పట్టణం, మన్నెంచెలకలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జైళ్లశాఖ కు చెందిన స్థలాన్ని ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి జైళ్ల శాఖ అంగీకారం తెలిపింది. గురువారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా కలిశారు. పీహెచ్ సీ ఏర్పాటుకు కావాల్సిన స్థలానికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించారు. నల్గొండ కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో జైళ్లశాఖ డీఐజీ డా. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఆప్-కాంగ్రెస్ పొత్తు పొడుస్తోందా?

- పలు రాష్ట్రాల్లో సీట్ల పంపిణీకి ఓకే
- త్వరలోనే కీలక ప్రకటన
- ఢిల్లీ, హరియాణా, గుజరాత్, గోవాలో కలిసే పోటీ



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి కొంతమేర ఊరట లభించే పరిస్థితి కనిపిస్తోంది. ఇండియా కూటమి నుంచి వరసగా అన్ని పార్టీలు తప్పుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఇండియా కూటమికి ఊరట లభించలేపరిస్థితి కనిపిస్తోంది. ఆప్, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరే సూచనలు కనిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ.. విపక్ష కూటమిలో సీట్ల సర్దుబాటు వ్యవహారం ఓ కొలిక్కి వస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే యూపీలో కాంగ్రెస్ఎస్పీ మధ్య ఒప్పందం కుదరగా.. తాజాగా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ఆప్ మధ్య సీట్ల పంపిణీ చర్చలు తుది దశకు చేరినట్లు సమాచారం. ఢిల్లీతోపాటు హరియాణా, గుజరాత్, గోవాలలోనూ కలిసి పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఢిల్లీతోపాటు ఇతర రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై ఆప్, కాంగ్రెస్ మధ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే వీటిపై ప్రకటన వెలువడుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో గురువారం సాయంత్రం ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజధానిలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలుండగా.. ప్రస్తుతం అవన్నీ బీజేపీ చేతిలో ఉన్నాయి. తాజా ఒప్పందంలో భాగంగా అధికార ఆప్ నాలుగు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కాగా.. కాంగ్రెస్‌కు మూడు స్థానాలను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, బీజేపీ అధికారంలో ఉన్న హరియాణా, గుజరాత్, గోవాల్లోనూ సీట్ల సర్దుబాటుపై ఇరు పార్టీలు ఓ అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఆప్‌కు హరియాణాలో ఒకటి, గుజరాత్‌లో రెండు స్థానాలు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి రెండు పార్టీలు త్వరలోనే ఓ ప్రకటన చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పూర్తయితే మూడు, నాలుగు రోజుల్లోనే ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అవుతారని ఆప్ నేత, మంత్రి అతిషీ వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించి తమ పార్టీ నేతలకు సందేశాలు వస్తున్నాయని అన్నారు. శనివారం లేదా ఆదివారం సీబీఐ నుంచి కేజ్రీవాల్‌కు నోటీసులు వస్తాయని, అనంతరం ఆయన అరెస్టు ఉంటుందన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లకుండా ఉండాలంటే ఇండియా కూటమి నుంచి బయటకు రావడం ఒక్కటే మార్గమని సదరు సందేశాల సారాంశమని ఆమె పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌కు అధికారం లక్కీడ్రాలో లాటరీలాంటిది

- కరెంటు, నీళ్లు, రైతుబంధు ఇచ్చింది కేసీఆరే
- ఉద్యమంలో రేవంత్ పాత్ర గుండు సున్నా
- కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే రైతుల పొలాలకు నీళ్లు
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్:**

కాంగ్రెస్ గ్యారంటీల అమలు అర్రాజ్ పాటలా మారాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశంతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ తీరుతో పాటు ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఎన్ని రోజులు అధికారంలో ఉంటాడో రేవంత్‌రెడ్డికే తెలియదన్నారు. వ్యవసాయం సాగనివ్వాలని ప్రభుత్వాన్ని కోరామని.. అదే సమయంలో హామీల అమలుకు సమయం తీసుకోమని చెప్పామన్నారు. రైతుబంధు ఆపేసి వ్యవసాయాన్ని ఆగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు అధికారం లక్కీడ్రాలో లాటరీలాంటిదన్నారు.

కరెంటు, నీళ్లు, రైతుబంధు, రైతుబీమా ఇచ్చి రైతులకు అండగా నిలిచింది కేసీఆరేనని గుర్తు చేశారు. రేవంత్ అధికారంలోకి రాగానే అన్నీ కట్క బంద్ చేసినట్లుగా ఆగిపోయాయన్నారు. కొడంగల్‌లో ఓడిపోయాక మల్కాజ్‌గిరిలో గెలిచి ఎంపీ అయ్యాక రేవంత్ ఎన్నిసార్లు తెలంగాణ నీళ్ల గురించి, నిధుల గురించి మాట్లాడారు? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాత్ర గుండు సున్నా అని నిరంజన్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌లో రాజకీయ పునాదులను పటిష్టం చేసుకునేందుకు రేవంత్ కొడంగల్‌కు చేసిన పనులు మొత్తం పాలమూరుకు చేస్తున్నట్లుగా భ్రమలు కల్పిస్తున్నారన్నారు. కొడంగల్‌లో శంకుస్థాపన చేసిన కళాశాలలు అన్నింటికీ అనుమతులు తెచ్చింది కేసీఆరేనన్న నిరంజన్‌రెడ్డి.. ఇందులో రేవంత్ గొప్పదనమేముందని ప్రశ్నించారు. 174 టీఎంసీలు గ్రావిటీ ద్వారా పాలమూరుకు రావాల్సిన నీటిని పొగొట్టిన పాపం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. దశాబ్దాల పాటు



జూరాల, నెట్టెంపాడు, భీమా పథకాల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ సాగదీసిందని ఆరోపించారు. 35 ఏండ్లు, 40ఏండ్ల పాటు పాలమూరు ప్రాజెక్టులను సాగదీసిన కాంగ్రెస్ రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేసి పాలమూరు ప్రాజెక్టులు ఎండబెట్టారని మండిపడ్డారు. 3.94 లక్షల ఎకరాల కల్వకుర్తి ఎత్తిపోతల ఆయకట్టులో కేవలం 3.9 టీఎంసీల రిజర్వాయర్లను నిర్మించారన్నారు. 17రిజర్వాయర్లను టెండర్లకు ముందే కాంగ్రెస్ ఎత్తివేసిందన్నారు. కల్వకుర్తి పరిధిలోని ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లిలలో ఉన్న ఐదు పంపులు ఎన్నడూ నడవవన్నారు. ఐదు నడిస్తే టన్నెళ్లు, కాలువలు సరిపోవన్నారు. మూడు పంపుల సామర్థ్యం ఉన్న కాలువలు, టన్నెళ్లు నిర్మించి ఐదు పంపులు బిగించారన్నారు. సగం సగం పనులు చేసి కాంగ్రెస్ గాలికి వదిలేసిందన్నారు. 2014, 2019లో కల్వకుర్తి ఎత్తిపోతల పంపులు అన్నీ నీట మునిగాయన్నారు. కాంగ్రెస్ మాదిరిగా మేము ఎన్నడూ రాజకీయం చేయలేదన్నారు. ఎలా చేస్తే బాగవుతాయని ఆలోచించి రైతులకు నీరందించామన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రైతుల పొలాలకు సాగునీరు అందించడం జరిగిందని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతలపై కేసుల మీద కేసులు వేసి వేధించారన్నారు. వాటన్నింటినీ తట్టుకుని నీళ్లిచ్చే దశకు తీసుకువచ్చామన్నారు. ఇప్పుడే మీరు అధికారంలోకి వచ్చారు వేల కోట్లు ఖర్చు చేసి నీళ్లివ్వలేదని మాట్లాడడం అవివేకమన్నారు. కేసీఆర్ ఎక్కడి నుంచి వచ్చాడని చవకబారు మాట్లాడడం భావ్యం కాదన్నారు. రేవంత్ కొడంగల్ ఎందుకు వెళ్లాడు? మల్కాజ్‌గిరి ఎందుకు వెళ్లాడు ? రాహుల్ వాయనాడ్, సోనియాగాంధీ రాజస్థాన్ ఎందుకు వెళ్లారు? అంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్ కేంద్రమంత్రి, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అన్ని చోట్లా ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికై సేవలందించారన్నారు.

# జాహ్నవి కేసులో తీర్పు అవమానకరం

- న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం బాధాకరం
- ఆమె కుటుంబానికి న్యాయం చేయాలి
- విదేశాంగశాఖ మంత్రి ఈ అంశంలో జోక్యం చేసుకోవాలి
- ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అమెరికా ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ కోరారు. విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి స్వతంత్రంగా ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమని.. ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమన్నారు. గత సంవత్సరం జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ దేవ్ అనే పోలీస్ అధికారి 115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న తన కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది. అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా.. వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో వెలుగు చూసింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని.. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.









# తెలంగాణ పోరాటంలో సమ్మక్క, సారక్క స్ఫూర్తి

- ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతర
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ సీఎం కేసీఆర్ విజ్ఞప్తి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉన్నదని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్య పాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరి లోయ పరివాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశవ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.





## ధర్మన్నగారి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**శంకర్‌పల్లి, విశాలభారతి**: శంకర్‌పల్లి మండల, మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ధర్మన్నగారి వెంకట్ రెడ్డి గురువారం చేవెళ్ల నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని వికారాబాద్ జెడ్పి చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీ చైర్మన్.. వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను చూసే పార్టీలో చేరానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, కౌన్సిలర్ సంతోష్, మాజీ ఎంపిటిసి ఎజాస్, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, నరసింహులు గౌడ్, కృష్ణారెడ్డి, భరత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

## హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

- **కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. డివిజన్ పరిధిలోని కిందికుంట చెరువు వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఒకప్పుడు రాళ్ళు, రప్పలతో మురికి కూపం లాగా ఉన్న కిందికుంట చెరువు కు మహర్దశ వచ్చినది అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినదన్నారు. అదేవిధంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణ, చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు ప్రణాళిక తో, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ విశ్వం, వర్క్ ఇన్స్పెక్టర్ రతన్ నాయక్, కాంట్రాక్టర్ నాగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అప్పారావు దైవ దర్శనంలో ఎమ్మెల్య

- **మర్యాదపూర్వకంగా కలిసిన గుండాల ఎంపీటీసి**

**భద్రాచలం, విశాలభారతి:** శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం కొరకు నూజివీడు ఎమ్మెల్యే ఎంవి ప్రతాప్ అప్పారావు భద్రాచలం రావడంతో ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు, ప్రబోధ్ కుమార్, కొల్లు వెంకటరెడ్డి, కడియం రామాచారి ఉన్నారు.



రేణుకా చౌదరి రాజ్యసభ సభ్యురాలిగా ఎకగ్రీవంగా ఎన్నికై ఎన్నికల అధికారి నుండి ధ్రువీకరణ పత్రం అందుకున్న సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీమతి రేణుకా చౌదరి దంపతులను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .



## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాల్కొండలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులను కలసి సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి కావాల్సిన సౌకర్యాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అంబులెన్స్ కండిషన్ తెలుసుకొని ఆసుపత్రిలో చేయవలసిన పనులను గమనించారు. నూతనంగా వచ్చిన స్టాఫ్ నర్స్ లను అభినందించి రోగులకు సేవలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఆసుపత్రి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సౌకర్యాలను కల్పించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నూతన ఏసిపిని సన్మానించిన జి జి ఫౌండేషన్ నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణంలోని ఎసిపి కార్యాలయంలో నూతన ఎసిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బాస్వరెడ్డిని గురువారం జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేధన్ గుజరాతి ఎం జె ఎఫ్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డి జే దయానంద్, మంచిర్యాల కిషన్ లు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నివేధన్ మాట్లాడుతూ ఆర్మూర్ సబ్ డివిజన్లో ఎలాంటి అవంచానియ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడుతూ అయా కేసులలో ప్రజల సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తూ తగిన న్యాయం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రోటరీ ప్రతినిధి రాగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## గోధుమకుంట గ్రామంలో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్ రవీందర్

**విశాల భారతి,కీసర :** గోధుమకుంట గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రవీందర్ పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. గురువారం గ్రామంలోని నర్సరిని సందర్శించి మొక్కలను ఎలా పెంచాలి వాటిని ఎలా సంరక్షించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ అలాగే గ్రామంలో ప్రతి రోజూ చేసే పారిశుధ్య పనులు, నీటి సరఫరా, ఇంటి పన్నులు వసూళ్లు చేయుట పై కార్యాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**భీమదేవరపల్లి, విశాల భారతి:** మండలంలోని ముల్కనూర్ వడ్డెర కాలనీ బతుకమ్మ వైపు వెళ్ళు మార్గంలో మోరి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైందని ఎస్సై సాయిబాబు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 40 ఏళ్ల వరకు ఉంటుందని ఎత్తు 5 ఫీట్లు , గోధుమ కలర్ ఫుల్ చొక్కా, బ్లూ రంగు జీన్ పాయింట్, ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడు తాపీ మేస్త్రి పని చేస్తున్నట్లు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మృతుడి ఆచూకీ కోసం ఈ నంబర్లకు 8712685012/ 8712685131 సమాచారం అందించాలని కోరారు.



## సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న మంత్రి పొన్నం

- **తల్లుల దీవెనలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి**

**భీమదేవరపల్లి, విశాల భారతి:** ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణ కుంభమేళాగా జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ ఉత్సవంగా ప్రకటించేందుకు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సమ్మక్క సారలమ్మల ఉత్సవాల్లో గురువారం పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. అనంతరం మహాలక్ష్మి పథకం వల్ల మేడారం జాతరకు మహిళలు అధిక సంఖ్యలో వెళ్లే అవకాశం ఉందనే ఉద్దేశంతో ఆర్టీసీ తరపున ఈసారి 6000 ప్రత్యేక బస్సులను మేడారంకు నడుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




## నాగారం మున్సిపాలిటీలో చైర్మన్ పై వీగిన అవిశ్వాసం

**విశాల భారతి,నాగారం:** గురువారం నాగారం మున్సిపాలిటీలో గత నెలలో చైర్మన్ పై 14 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 22న ఓటింగ్ ఉంటుందని నాగారం మున్సిపల్ కౌన్సిల్ కు సూచించారు. అందులో భాగంగా నాగారం మున్సిపాలిటీ వద్ద కీసర సిఐ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు మొదలైన అవిశ్వాస తీర్మానం అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్ ఎవరు రాకపోవడంతో మరోమారు ఒకటిన్నర గంటల వరకు సమయం పొడిగించామని అని తెలిపారు. మధ్యాహ్న సమయంలో కూడా 1:30 కి మున్సిపల్ చైర్మన్ రెండు గంటల తర్వాత వైస్ చైర్మన్ కోసం మరి సమయం కేటాయించడం జరిగింది. అయిన మున్సిపల్ కౌన్సిలర్లు ఎవరు రాకపోవడంతో అవిశ్వాసం విగినట్లని ఇట్టి తీర్మానాన్ని రద్దు చేస్తున్నామని ఆర్డీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్



## రామారావు మహారాజు మార్గంలో నడవాలి

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో రామారావు మహారాజు మూడవ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. మొదటగా రామారావు మహారాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భోగి బండారు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించార. బంజారా నాయకులు ఎమ్మెల్యేను శాలువ కప్పి పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల బంజారా భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు బంజారా ప్రజలు స్వేచ్ఛగా ఆనందంగా జీవితాలను గడుపుతున్నారంటే రామారావు మహారాజు చేసిన కృషి యేనని అయన కొనియాడారు. గిరిజనులు రామారావు మహారాజు చూపించిన మార్గంలో నడవాలని అప్పుడే ఆయన చేసిన కృషికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లాల్ సింగ్, జనరల్ సెక్రెటరీ దత్తు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు మంక్యా , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా సాయి భోజన్

- **బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**మంచిర్యాల, విశాల భారతి:** గరేపల్లి ఉమాశ్రీనివాస్ పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో గురువారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్‌రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొంటూ, బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్న వారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాంఅన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, ట్రస్ట్ సభ్యులు, సేవకులు మనోహర్ చౌదరి సోలంకి పాల్గొన్నారు.



ట్రస్ట్ మేనేజర్ 8106550532 ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975/ 9949041595 అన్నదానం చేయలనుకున్నవారు సేవ ట్రస్ట్ వారిని సంప్రదించగలరని తెలియజేసారు.



## కూతురి పుట్టిన రోజున రాజ్యాంగం పుస్తకం బహుకరణ

- **వేల్పుల భాస్కర్**

**సైదాపూర్, విశాల భారతి:** కూతురు సంగ్నద పుట్టిన రోజు సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాన్ని ఆమె తల్లిదండ్రులు వేల్పుల మార్తా భాస్కర్ బహుకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ, బ్రిటిష్ పాలనలో తయారైన భారత ప్రభుత్వ చట్టమే (1935) అమలులో ఉండేది. దేశ పరిపాలనకు ఇదే ప్రాథమిక ఆధారంగా ఉండేది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది అని అన్నారు.

## భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గా రామకృష్ణ బాధ్యతలు

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని నూతన కమిషనర్ వై.రామకృష్ణ అన్నారు. భీమ్‌గల్ మున్సిపల్ కొత్త కమిషనర్ గా వై.రామకృష్ణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత రెండు సంవత్సరాల నుండి ఇంచార్జీ కమిషనర్ తో మున్సిపల్ పాలన నడుస్తుంది. భీమ్‌గల్ మున్సిపల్ కి కమిషనర్ ని నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వనికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.







## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**బాల్కొండ, విశాల భారతి:** విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించగలుగుతారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు నెళ్ళల్ల నవీన్ అన్నారు. భీమ్‌గల్ పట్టణంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ పర్సా అనంతరావు ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయపడకుండా ఏకాగ్రతతో చదివితే విజయంతో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థులకు పర్సా అనంత రావు ఎగ్జామ్స్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా

- రైల్వే అండర్ బ్రిడ్జి కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులను గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పనులు త్వరిత గతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని ,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణం పై అధికారులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని , ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన లభిస్తుందన్నారు. అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి,శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వీరేశం గౌడ్,మోహన్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, దొడ్ల రామ కృష్ణ గౌడ్, గడ్డం రవి యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో నర్సింగ్ స్టాఫ్ నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ఆరోగ్య శాఖ మంత్రి

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల 100పడగల ఆసుపత్రిలో 26 మంది నర్సింగ్ స్టాఫ్ నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని స్పందించి నర్సింగ్ స్టాఫ్ ను నియమించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ స్టాప్ ను నియమించడం ఆనందం వ్యక్తం చేశారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూళ్లను గురువారం మండల విద్యాధికారి రాజా గంగారాం తనిఖీ చేశారు. పెర్కిట్ ప్రైమరీ స్కూల్, కోటర్మూర్, చేపూర్, వడ్డెర కాలనీ పెర్కిట్, పాఠశాలలో గ్రేడ్ విద్యార్థులను ప్రత్యేక చొరవ చూపి బేసిక్ విద్యను అందించాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. తమ పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని సూచించారు. ఇందులో భాగంగా హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి పలు సూచనలు చేశారు.



## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- శిఖర ప్రతిష్టాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ టిపిఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:** మున్సిపల్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో గురువారం నిర్వహించిన ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ , కొల్లూరు యాదగిరి , దాస్ యాదవ్, పాల్గొన్నారు.



## ఘనంగా గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం.

**పటాన్ చెరు,విశాలభారతి:** రామచంద్రపురంలోని గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ వి. భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని చెప్పారు. పేద వర్గాలకు ఎలాంటి సహాయం చేసిన ప్రయోజనం తాత్కాలికంగా ఉంటుందని చదువుకోవడానికి సహాయం చేయడం ద్వారా దీర్ఘకాల ప్రయోజనం ఉంటుందని అన్నారు. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రామచంద్రపురంలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల మంజూరు చేయించి సొంత నిధులతో కళాశాల భవనం నిర్మించడం జరిగిందన్నారు. కళాశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం కబడ్డీ, కోకో, వాలీబాల్, క్యారమ్స్, ఇతర క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వర్, సి.ఐ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూధన్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కుమార్ గౌడ్, సర్కిల్ ప్రెసిడెంట్లు, కాలనీ ప్రెసిడెంట్లు, వార్డ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన అధికారులు

**సూర్యాపేట, విశాలభారతి:** మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని గురువారం బదిలీపై సూర్యాపేటకు నూతనంగా వచ్చిన పలువురు అధికారులు స్థానిక రెడ్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి గారిని శాలువాలతో సన్మానం చేయడంతో పాటు బొకేలు అందజేశారు. దామోదర్ రెడ్డి ని కలిసిన వారిలో నూతనంగా నియమితులైన జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్ రెడ్డి, ఎంవీఐ



ప్రకాష్ రెడ్డి, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటరమణ, డిఆర్డిఏ ఎపిడి జోజప్ప, సిడిపివో కిరణ్మయి ఉన్నారు.



## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ శ్రీ శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులిపాటి శ్రీనివాస్, ప్రభాకర్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్ ,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ బస్తీలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై స్థానిక బస్తి వాసులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకుని మస్జీద్ లకు ఉచిత నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని,ఇప్పటికే మంజూరైన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.



## జనప్రియ నగర్ ఫేస్ 1నూతన కమిటీ ఎన్నిక

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్1 కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.ఈ మేరకు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శాంతయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ అధ్యక్షులు జయసూరి, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మల్లేష్,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు,జాయింట్ సెక్రటరీ సురేష్,మర్థమ్మ, ట్రెసరర్ శ్రీనివాస్,కల్చరల్ సెక్రటరీ ప్రభ,సభ్యులు సత్యనారాయణ,జగన్ మోహన్ రెడ్డి, వాసుదేవ్, బ్రమయ్య,సాంబశివరావు,గణేష్,రమేష్ గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి అభినందించారు జగదీశ్వర్ గౌడ్.అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనప్రియ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నాయకులు కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,కూన సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికే ప్రజాధర్బార్

- మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలు తమ సమస్యలను ప్రజాదర్బార్లో తమ దృష్టికి తీసుకు వస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని రెడ్ హౌస్ లో నిర్వహించిన ప్రజాధర్బార్ కు భారీగా ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన దామోదర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## హర్యానా ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదుల



**మోతె, విశాలభారతి:** హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మరణించాడని నిదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని,కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని, మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిగాఉపసంహరించుకోవాలని కోరారు. ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటంలో మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ ,కార్పొరేట్, మతతత్వ విధానాలకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ,వరంగల్ పార్లమెంటు నియోజిక వర్గాల ఇంచార్జ్ కేదాసి మోహన్ మాదిగల ఆదేశాల మేరకు ఈ రోజు దేవరుప్పుల మండలంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకంగా నిర్మాణానికై పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్ మేడ స్వామి మాదిగ ఆద్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహాంకాళి విష్ణుం ,ప్రధాన కార్యదర్శిగా చింత ఉపేందర్,అధికార ప్రతినిధిగా నల్ల ప్రవీణ్ (పవన్),ఉపాధ్యక్షడిగా బట్ట వేణు, సహాయకార్యదర్శిగా గువ్వల ప్రదీప్,ప్రచార కార్యదర్శిగా మహంకాళి లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ నీరటి ప్రభాకర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రాల ఆవిష్కరణ

**నడిగూడెం, విశాలభారతి:** 27న సూర్యాపేటలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం అన్నారు. గురువారం మండల కేంద్రంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ల నాయకత్వంలో యస్ సి ల ఏబిసిడిలు వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. సూర్యాపేటలో జరిగే జిల్లా సదస్సులో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు బండారు గురవయ్య, మాదిగ, నగెల్లి నాగరాజు మాదిగ , వడకొప్పుల కలింగరావు తదితరులు పాల్గొన్నారు.



## హాస్పిటల్ ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్

**నేరేడుచర్ల, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో ఈరోజు శ్రీ గంగోత్రి తల్లి పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి రాపోలు నరసయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల శ్రీలత రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు పాల్వాయి రమేష్,పాల్గొన్నారు మేనేజ్మెంట్ డాక్టర్ మహేష్ (BHMS ) మాట్లాడుతూ సామాన్యులకి అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ ఎపినోసింగ్ MBBS ( పిల్లల వైద్య నిపుణులు) డాక్టర్ లక్ష్మి ప్రియ MBBS ( స్త్రీల మరియు ప్రసూతి వైద్య నిపుణులు) పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ మన్నెం వేణు, హాస్పిటల్ సిబ్బంది హరికృష్ణ, యూనస్, సౌభాగ్యం తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
7
శుక్రవారం,
23.02.2024
హైదరాబాద్

# సిపిఐఎం సీనియర్ సభ్యులు మృతి



**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం సిపిఐఎం సీనియర్ సభ్యులు పారెల్లి జానయ్య అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో పట్టణం లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. 2006 సంవత్సరం నుండి భద్రాచలం సిపిఎం పార్టీ సభ్యుడిగా కొనసాగుతున్న జానయ్య పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశారు. జానయ్యకు నలుగురు సంతానం కాగా పెద్ద కుమారుడు పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ద్వితీయ కుమారుడు నవతెలంగాణ భద్రాచలం డివిజన్ ఇన్చార్జిగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. జానీ ఇద్దరు కుమార్తెలు కూడా పార్టీ సభ్యులుగా మహిళా సంఘం క్రియాశీల సభ్యులుగా పనిచేస్తున్నారు. జానయ్య మృతి పట్ల సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ విచారణ వ్యక్తం చేశారు. సిపిఐఎం సీనియర్ నాయకుడు జయశంకర్ రావు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావులు జానయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# కామ్రేడ్ కందాల రంగారెడ్డికి నివాళులు



**చౌటుప్పల్, విశాలభారతి:** రెడ్డిబావి గ్రామంలో కందాల రంగారెడ్డి గారి స్తూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ గత 39 సంవత్సరాల క్రితం ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాల రంగారెడ్డి గారిని కాంగ్రెస్ గుండాలు హతమార్చారని ఎక్కడ కూడా పార్టీ శ్రేణులు బెదరకుండా రంగారెడ్డి గారి వారసత్వంతో నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడేది సిపిఎం పార్టీ అని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం మొక్కవని దీక్షతో ఈ మండలంలో సిపిఎం పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. నేటి కార్పొరేట్ రాజకీయాలలో పుట్టకో పార్టీ మారే కాలంలో ప్రజా సమస్యల కోసం నిక్కచ్చిగా నిలబడేది కమ్యూనిస్టులని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేకుండా 6 గారంటీలను అమలు చేయాలని అన్నారు. వచ్చేది వేసవికాలం కాబట్టి ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు అందరూ కూడా కందల రంగారెడ్డి గారి స్థూపానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, తడక మోహన్, గోశిక స్వామి,మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,కొండె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# రఘుని పరామర్శించిన ఎమ్మెల్యే

మరిపెడ, విశాలభారతి: ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెరడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధురి రఘు ను, ఖమ్మంలోని వారి స్వగ్రామం నందు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శించడం జరిగింది. వారివెంట గ్రామ అధ్యక్షులు కొరను రవీందర్ రెడ్డి ,కురవి మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం ,బండి శ్రీను , తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన అంగారుగూడెం గ్రామస్తులు

- **గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి**

**కరకగూడెం, విశాలభారతి**: పంచాయతీ పరిధిలోని అంగారుగూడెం గ్రామస్తులు గురువారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారి గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. పిల్లలు చదువుకోడానికి బయటకు రావాలన్న, వైద్య మరియు రవాణా కార్యకలాపాలకు సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం వస్తే మా గ్రామానికి ఇతర గ్రామాలతో పూర్తిగా కార్యకలాపాలు మూసుకుపోతున్నాయి. రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు . ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాందాస్, కొమరం శ్రీను, కొమరం రమేష్, కుంజా రాము, సోడె దేవయ్య, సోడే భీమయ్య, మడకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

- **డాక్టర్ లక్ష్మి ప్రసన్న**

**కోదాడ, విశాలభారతి**: మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరంలో జరిగింది. ఈ సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంకు మండల స్థాయి అధికారుల సహకారం ఉండాలని, అందరి సహకారంతో పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ల, గ్రామ కార్యదర్శుల , ఐసిడిఎస్ అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం సహకారం చాలా ముఖ్యమైందని తెలిపారు. మార్చి 3న పల్స్ పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారని, 4,5 తారీకులలో ఇంటింటి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆ రోజు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ప్రతి ఒక్కరూ కూడా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు హరినాథ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు , ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# డైరీ ఆవిష్కరించిన కమిషనర్

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ గురువారం సూర్యాపేట పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో వికలాంగుల జాతీయ వేదిక ఎన్ పిఆర్ డి డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. వికలాంగులను అవమానపచ్చటం తగదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవ కుశ , జిల్లా కమిటీ సభ్యులు ఎస్. రామారావు, చొప్పరి వెంకన్న, కర్ణాకర్,సంతోష్, కప్పల సత్యం తదితరులు పాల్గొన్నారు.



# స్వాములకు అన్నదానం

**చౌటుప్పల్, విశాలభారతి**: మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు బొప్పన్న, రామ్మోహన్రావు,సుమలత, ధనుష్ కుమార్, ధ్రువ, విజయలక్ష్మి, కంచర్ల నాగమణి, వెంకటేశ గార్లు శివదీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శివదీక్ష స్వాములకు అన్నదానం చేయటం మాకు పూర్వజన్మ సంస్కృతంగా భావిస్తున్నామని అన్నారు ఆ పరమశివుడు మా అమ్మలనే గాని మా కుటుంబాలను గాని చల్లగా చూడాలని ఆ పరమశివుని వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నరసింహ, దొనకొండ రాజు, అంకం నరసింహ, శంకర్ నాయక్, అశోక్, శివ, విగ్నేష్,శ్రీను, అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ మాత శివ స్వాములు పాల్గొన్నారు.



# కళకళలాడుతున్న మినీ మేడారం

**మణుగూరు, విశాలభారతి** : ఆదివాసుల ఆరాధ్య దైవం, అందిన భక్తుల వరాలిచ్చే వనదేవతలైన సమ్మక్క, సారక్క జాతర మినీ మేడారంగా ప్రసిద్ధి గాంచిన తోగ్గుడేంలో జాతర భక్తులతో కలకలలాడుతోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని తోగ్గూడెం గ్రామంలో వెలిసిన సమ్మక్క, సారక్క జాతరకు భక్తులు పోటెత్తారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహాకుంభమేళాగా ములుగు జిల్లా తాడువాయి మండలంలోని మేడారంలో జరుగుతున్న జాతరకు లక్షల మంది వాహనాలు ద్వారా జాతరకు తరలి వెళ్తున్నారు. మేడారం వెళ్లలేని భక్తులు తోగ్గూడెం గ్రామంలో వెలసిన సమ్మక్క, సారక్క దేవతలను వందలాది మంది భక్తులు ఇక్కడ దర్శించుకుని ముక్కులను తీర్చుకుంటారు. ఎంతో మంది భక్తులు ఈ జాతరకు తరలివచ్చి చల్లగా చూడాలి తల్లి అంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. బుధవారం రోజు సారక్క పగిడిద్దరాజులు గద్దెలపై కొలువు తీరగా గురువారం సాయంత్రం సమ్మక్క తల్లి గద్దేకు చేరుకుంది. గిరిజన సంప్రదాయాల మధ్య ఈ మహా జాతర ప్రారంభమైంది ఈ జాతర శుక్రవారం వరకు కొనసాగగా శనివారం నాడు వన దేవతలైన సమ్మక్క సారలక్కలు వన ప్రవేశం చేయనున్నారు. అలాగే ఆలయ కమిటీ, సింగరేణి యాజమాన్యం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం కొంతమంది దాతలు ఉచితంగా అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. శివశక్తులు, దేవరలతో పాటు భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడుతోంది. ఇప్పటికే మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల నుండి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. గురువారం సాయంత్రం సమ్మక్క తల్లిని గద్దె పైకి తోడ్కవచ్చేందుకు ఆలయ కమిటీ పూజారులు సర్వం సిద్ధం చేశారు. సమ్మక్క తల్లి రథం గుట్ట అటవీ ప్రాంతాల నుండి జనారణ్యంలోకి వచ్చి భక్తులకు దర్శనం ఇవ్వనుంది. సమ్మక్క తల్లి రాక కోసం వందలాది మంది భక్తులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. సమ్మక్క తల్లి వచ్చేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పలు వాహనాలను దారి మళ్లించేందుకు మణుగూరు పోలీస్ చర్యలు చేపట్టారు.

తోగూడెం గ్రామంలో కొలువైన అమ్మవార్లు అయిన సమ్మక్క సారక్కలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం నాడు దర్శించుకున్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు గిరిజన సాంప్రదాయాల మధ్య మర్యాదపూర్వకంగా ఆలయ కమిటీ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పాయంతో పాటు మణుగూరు తహసిల్దార్ రాఘవ రెడ్డి, అమ్మవార్లని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే పాయకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఆర్థిక సహాయం అందజేత

**పాలకీడు, విశాలభారతి:** పాలకీడు మండల జాన్ పహడ్ హై స్కూల్ నందు 10 వ తరగతి చదువుతున్న కల్మేట్ తండా కు చెందిన విద్యార్థి శ్రీ రమావత్ బాలరాజు తండ్రి రవి గారు ఇంటర్నెట్ కబడ్డీ పోటీలు లకు తెలంగాణ తరుపున ఎంపిక కావడం జరిగినది. విద్యార్థి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖా మాత్యులు గారి అదేశముల మేరకే 15వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని ఈరోజు ఎంపీపీ భూక్య గోపాల్ గారు వారికి అదజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు శోభన్, భూక్య రాము, విద్యార్థి తండ్రి రాము, తడితరులు పాల్గొన్నారు.




# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**సూర్యాపేట, విశాలభారతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం పిలుపునిచ్చారు. గురువారం ఐఎఫ్టియు సూర్యాపేట జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా కొత్త బస్టాండ్ నుండి పబ్లిక్ క్లబ్ వరకు కార్మికులతో ప్రదర్శన చేసి, పబ్లిక్ క్లబ్ లో సభ నిర్వహించడం జరిగింది. కార్మికొద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఐఎఫ్టియు జెండాను జిల్లా అధ్యక్షులు వెర్పుల లక్ష్మయ్య ఎగరవేశారు. ఆనంతరం జరిగిన సభలో అమరవీరులకు రెండు నిమిషాలు నివాళులర్పించారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వేర్పుల లక్ష్మయ్య అద్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్ పద్మ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడాలని కార్మికులకు చట్టబద్ధత తీసుకొొచ్చి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. U ట్రాఫిక్ పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారు అన్నారు. మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సౌకర్యం హర్షించ తగినదే కాని దాని వల్ల ఇబ్బందులకు గురవుతున్నా ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య, పల్లయ్య,అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, వీరబోయిన రమేష్,ఎస్కే. సయ్యద్, చిత్తలూరు లింగయ్య, వాజిద్, రేణుక, జయమ్మ, మంగమ్మ, కర్ణకర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి

**దేవరప్పుల, విశాలభారతి:** మండలకేంద్రానికి చెందిన బండి శ్రీహరిఉపేంద్రల కుమారుడు శ్రీకాంత్జ్యోతిల వివాహం లింగాల ఘనపురం మండలం, నెల్లుట్ల గ్రామంలో ఉన్న కేబిఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారితో పాటు సీతారాంపురం గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రమేశ్,ఆకుల సోమనర్సయ్య, పత్తేపురపు శేఖర్, కొంగ అశోక్,రేగటి సోమన్న, కోల ఐలయ్య,నర్సింహ్, భీమేష్,పెద్ది యువసేన అధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్, తదితరులున్నారు.



# చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు గారు వారి చేతుల మీదుగా 22, మందికి కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం నాలుగు గ్యారంటీల పథకాలను అమలు చేయడం జరిగినది. ఉచిత బస్సు సౌకర్యం,వైద్య సాయం కోసం 10,లక్షల రూపాయలు, మరో రెండు గ్యారంటీలు 200,యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ అందజేయనున్నది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగినది అన్నారు. మునుగోడు అభివృద్ధి ప్రధాత గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి హయాంలో ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది అన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# శంకుస్థాపనకి చావా శివరామకృష్ణకు ఆహ్వానం

**తిరుమలాయపాలెం, విశాలభారతి:** మండలం పరిధిలోని కాకరవాయి గ్రామంలో ఈనెల 29తేది న శ్రీ మార్కండేయ దేవాలయ శంకుస్థాపన జరగనుంది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ నీ గురువారం ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా వారి ఆఫీసులో కలిసి ఆహ్వానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు తిరుమలయపాలెం మండలం నాయకులు తాటికొండ కిరణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉన్నారా.. లేరా..?



**మరిపెడ, విశాల భారతి**: డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు సేవాలాల్ జయంతి ఉత్సవాలు గుర్తుకు రావట్లేదా!ప్రపంచ బంజరాల అయిదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి 285వ జయంతి ఉత్సవాలు డోర్నకల్ నియోజక వర్గ స్థాయిలో ప్రభుత్వం తరుపున ఇంకా ఎప్పుడు జరిపిస్తారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ను గుర్తు చేసిన లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ,ఆదివాసీ గిరిజన లంబాడీల గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ని, అన్ని నియోజక వర్గాలలో సాటి గిరిజన శాసన సభ్యులు భోగ్ భండార్ కార్యక్రమం జరిపించి. సాంస్కృతికంగా ఐక్యత ను చాటుతూ ఉంటే, మీరు ఇంకా ఎప్పుడు చేస్తారు అని గుర్తు చేశారు.అసెంబ్లీ సమావేశాల ముందు మాయం అయిన ఎమ్మెల్యే గారు ఇంకా ఎప్పుడు నియోజక వర్గం కి వస్తారు అని ప్రజలు వెయ్యి కండ్లతో వేచి చూస్తున్నారు అని బోగట్టా.తుంట ను పడేసి మొద్దు ను ఎత్తుకున్న గిరిజన లంబాడీ బంజారాల సహోదరులారా మన సంస్కృతి కి ఆది లోనే తుంగ లో తొక్కి ఎలాంటి ఉత్సవ కమిటీ నీ ప్రకటించకుండా, తొలి దశ చర్చలు జాతి మేధావులతో, జాతి పెద్ద లతో, సాధు శాంతులతో, సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఆలయ క్షేత్ర పాలకులతో, ఎలాంటి చర్చలు చేయకుండా. ఇంకా ఎప్పుడు సేవాలాల్ మహారాజ్ జయంతి నీ జరుపుతారు అని జాతి పెద్దలకు గుర్తు చేశారు.సదరు ఉత్సవ కమిటీ బాధ్యులు , ప్రజా ప్రతినిధులు అలాగే ప్రభుత్వ అధికారులు ఎందుకు నిమ్మకు నీరు ఎత్తనట్లు, నిర్లక్ష్యము గా, సాటి గిరిజన లంబాడీ సోదరుల జాతి గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతిని త్వరిత గతిన జరిపించాలి అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ మనవి చేశారు.



ఇటీవలే రాష్ట్ర ఉన్నత సెకరేటరీగా నిమితులైన ప్రో.శ్రీరాం వెంకటేష్ ను గురువారం ఔట - సి & యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్టు ( UTAC-TS ) సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూనివెర్సిటిస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్.పరశురామ్, అంబటి శ్రీనివాస్ ,కాంత రెడ్డి(JNFAU) వెంకటేశ్వర్లు(JNFAU)మోహన్, విజయకాంత్ పాల్గొన్నారు.



మంజీర పైప్ లైన్ రోడ్డులో ఎలాంటి అనుమతులులేకుండా నిర్మిస్తున్న భారీ షెడ్.



మాతృ శ్రీనగర్ లో ఇదివరకే కూల్చిన చోట మళ్ళీ నిర్మిస్తున్న షెడ్.



మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లో నిర్మిస్తున్న భారీ షెడ్.

# అక్రమ షెడ్లపై పట్టింపేది...?

- పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న అక్రమ షెడ్లు
- అక్రమ షెడ్లకు అనుమాతులేవి..?
- ఇష్టానుసారంగగా వ్యవహారిస్తున్న అక్రమ షెడ్ ఓనర్స్
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..
- అమాయక ప్రజలపైనే మీ ప్రతాపమా..?
- మీకు దమ్ముంటే చర్యలు తీసుకోండి అంటూ స్థానికుల ఆగ్రహం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**అక్రమ షెడ్ నిర్మాణాలకు శేరిలింగంపల్లి సర్కిల్ 21లోని మియాపూర్, హాఫీజ్ పేట్, మాదాపూర్ డివిజన్ లు అడ్డాగా మారాయి.అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితి మీరిపోతున్నాయి.అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీ,మియాపూర్ మాతృశ్రీ నగర్,హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీర పైప్ లైన్ రోడ్డులో ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారుల మౌనంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా చందానగర్ సర్కిల్ 21 కి కూతవేటు దూరంలోనే నాలుగు భారీ షెడ్లు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్లను నిర్మిస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అధికారులు.సామాన్యుల ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారు కానీ,డబ్బు,అధికార బలం ఉన్న నిర్మాణాదారుల వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు...?**

ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు.ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు.భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు,బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలకు దిగుతారు. ఇది చందానగర్ సర్కిల్21 టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం.

**జనావాసాల మధ్య అక్రమ షెడ్లు,గోదాంల నిర్మాణం**

సాధారణంగా భవన నిర్మాణానికి జీ ప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ ఫైవ్ అనుమతులు జారీ చేస్తారు. జనావాసాల మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు. కానీ చందానగర్ సర్కిల్21 పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మాదాపూర్ డివిజన్ పరిధిలో అయ్యప్ప సొసైటీలో వంద ఫీట్ రోడ్లో ఓ వ్యక్తి భారీ షెడ్డు నిర్మాణం చేపట్టాడు.ఇదే నిర్మాణానికి పక్కన మరో వ్యక్తి మరో భారీ షెడ్డును నిర్మిస్తున్నాడు.ఇంత భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.

**సర్కిల్ -21కార్యాలయానికి కూత వేటు దూరంలోనే...**

సర్కిల్ కార్యాలయానికి కూతవేటున దూరంలోనే ఉన్న మంజీర పైప్ లైన్ రోడ్డు ప్రధాన రహదారిలో భారీ ఎత్తున పెద్ద షెడ్ల నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. కాగా నిర్మాణాలపై ఫిర్యాదులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు లైట్ తీసుకుంటున్నారు.కొద్ది రోజులు ఆగిన ప్రస్తుతం పూర్తయ్యే దశలో ఉండటం గమనార్హం.నోటీసులు ఇచ్చి హెచ్చరికలు చేసినా ఆ నిర్మాణాలు కొనసాగుతున్నయంటే వ్యవహారం ఏ రీతిలో జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

**నోటీసులు ఇచ్చి మమా అనిపిస్తారు..**

అక్రమలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సదరు నిర్మాణాలకు ముందస్తుగా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇస్తారు.నోటీసు సమయం పూర్తయినప్పటికీ సరైన రీతిలో నిర్మాణదారుల నుంచి స్పందన రాకపోతే ఆ నిర్మాణాన్ని కూల్చేయాల్సిందిగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తారు.కానీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమీ లేదు అనిపించుకునే విధంగా మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు పని కానిస్తున్నారు.కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం.. పరిశీలిస్తామని, నోటీసులు ఇచ్చామని టాస్క్ ఫోర్స్ అధికారులకు సిఫార్సు చేశాం అని మాత్రమే తప్ప మరో విషయం ఉండదు.

**భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవు..**


జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంలు నిర్మించి వివిధ కార్యకలాపాలకు వినియోగిస్తే సికింద్రాబాద్ లో జరిగిన అగ్ని ప్రమాదం తరహాలో భవిష్యత్తులో అదే తరహా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టిన భవనాల్లోనే సరైన జాగ్రత్తలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. అలాంటి సందర్భంలో ఇలా అక్రమంగా నిర్మించిన షెడ్ల నిర్మాణాల పట్ల ఏమాత్రం జాగ్రత్తలు తీసుకుంటారో తెలియదు. ఇలాంటి తరుణంలో ఎక్కడికక్కడ గోదాంలు షెడ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది.

**పేదలు.. బలహీనులపై మాత్రం ప్రతాపం..**

కఠిన చర్యలు తీసుకునే విషయంలో సర్కిల్ 21, టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ప్రమాదకరంగా గోదాంలు, షెడ్ల నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలు, బలహీనులు చేసుకుంటున్న నిర్మాణాలపై ఉక్కు పాదం మోపే ప్రయత్నం చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి,నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖర్గేకు జడ్ ప్లస్ సెక్యూరిటీ

**నివేదికపై కేంద్రం నిర్ణయం ● భద్రతా సీఆర్ పీఎఫ్ కమాండోలు**



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనకు జడ్ ప్లస్ భద్రత కల్పించినట్లు కేంద్ర హోంమంత్రిత్వశాఖ వర్గాలు వెల్లడించాయి. ఖర్గే భద్రతకు సంబంధించి వచ్చిన నివేదికపై ఇటీవల సమీక్షించి తాజా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో ఇక నుంచి ఖర్గేకు సీఆర్పీఎఫ్ కమాండోలు భద్రతగా ఉండనున్నారు. దేశంలో ప్రముఖ వ్యక్తులకు పొంచి ఉన్న ముప్పు ఆధారంగా సమీక్షించి ఆయా వ్యక్తులకు ఎక్స్, వై, వై ప్లస్, జెడ్, జెడ్ ప్లస్ భద్రతను కేంద్ర హోంమంత్రిత్వశాఖ కల్పిస్తుంటుంది. ఈ భద్రతను ఎప్పటికప్పుడు సమీక్షించి తదుపరి చర్యలు చేపడుతుంటుంది.

# సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోండి

- కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి
- నెలంతా పనిచేసి జీతం కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి
- 22 రోజులు గడుస్తున్నా జీతం లేక అంగన్‌వాడీల తిప్పలు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,హైదరాబాద్:**

సన్ ఫ్లవర్ రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ట్విట్టర్ వేదికగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ ఏడాది సన్ ఫ్లవర్‌కు మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 6,760 ఉండగా రైతులు రూ.5 వేల లోపే అమ్ముకుంటున్నారు. రైతులు మద్దతు ధర లేక క్వింటాల్‌కు రూ. 2వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగులో చేసిని విషయాన్ని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. హామీలు తప్ప.. ఆచరణ మాత్రం కాంగ్రెస్‌కు సాధ్యం కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని చెప్పారు. అయితే 22 రోజులు గడుస్తున్నా జీతం రాకపోవడంతో అంగన్‌వాడీలు అనేక తిప్పలు పడుతున్నారని తెలిపారు. నెలంతా పని చేసి జీతం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, సమగ్ర శిక్ష, కేజీబీవీ సిబ్బందికి జీతాలు చెల్లించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని ప్రచారం చేసుకున్నారు. కానీ ఆచరణ మాత్రం సాధ్యం కావడం లేదు. 22 రోజులు గడుస్తున్నా అంగన్ వాడీలకు జీతం రాక అనేక తిప్పలు పడుతున్నారు. నెలంతా పని చేసి జీతం కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి వచ్చింది.



# పూలే సేవలు చిరస్మరణీయం

- ఓయూలో పూలే విగ్రహ ఆవిష్కరణ
- వీసీ ప్రొ.డి. రవీందర్

**సికింద్రాబాద్, విశాలభారతి:** విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే సేవలు, దార్శనికత చిరస్మరణీయమని ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్ అన్నారు. పూలే కృషి ఈ తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం పూలే విగ్రహన్ని ప్రొ. రవీందర్ ఆవిష్కరించారు. సామాజిక సాధికారత కోసం పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, సాధికారత కోసం పాటుపడ్డ పూలే ఖ్యాతిని గౌరవించుకోవడం కోసం ఈ విగ్రహావిష్కరణ మైలురాయిగా నిలుస్తుందని అభివర్ణించారు. విగ్రహావిష్కరణలో మహాత్మా జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సమాజంలో సమగ్ర, సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం తమకు మద్దతుగా నిలుస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశంకి, ఫ్యాకల్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ప్రొ.చెలమల్ల వెంజటేశ్వర్లు, మైనారిటీ సెల్ డైరెక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నిసా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.మంగు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.




# బిజెపి పాలనలోనే దేశ అభివృద్ధి

- ఎమ్మెల్యే కాటేపల్లి
- 17 స్థానాల్లో బిజెపిని గెలుపు ఖాయం
- మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారం
- విజయ సంకల్ప యాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి


**చిట్యాల,విశాలభారతి:**బిజెపి పాలనలోనే దేశం ఘనమైన అభివృద్ధి సాధించిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు.బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ని 17 స్థానాలలో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోది నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ళ కాలంలో అన్ని రంగాలలో దేశాన్ని ముందంజలో నిలిపాదన్నారు. అరాచక పాలనను సాగించే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రంలో అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్ పార్టీకి అవకాశాన్ని ఇవ్వొద్దని అన్నారు. అనంతరం భువనగిరి మాజీ ఎంపీ డా. బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని గత పదేళ్ళ కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గొంగొడి మనోహర్ రెడ్డి, గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి చెకిలం మెట్ల అశోక్, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్, చిట్యాల పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు మాస శ్రీనివాస్, నకిరేకల్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంశాల అనిల్ కుమార్ పాల్గొన్నారు.


# పౌల్ట్రీ ఫామ్ కి పర్మిషన్లు ఉన్నట్లా..? లేనట్లా..?

- పరస్పర ఆరోపణలతో అసలు నిజం పక్కదారి
- ఫిర్యాదు చేసిన విచారణ శూన్యం
- అధికారుల నిర్లక్ష్యంతో పలు అనుమానాలు

**మహబూబాబాద్ కురవి, విశాల భారతి:**

మహబూబాబాద్ జిల్లా మానుకోట మండలంలోని ఇస్లావత్ తండా (మాధవాపురం) గ్రామ పరిధిలో నిర్మాణం చేపట్టిన పౌల్ట్రీ ఫామ్ కు పర్మిషన్లు ఉన్నయా? లేవా.? అనేది స్థానికులకు అంతు చిక్కని ప్రశ్నగానే మిగిలింది. ఇటీవల పౌల్ట్రీ ఫామ్ కు ప్రభుత్వ నిబంధనల మేరకు పర్మిషన్లు లేవని, ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ నుండి అనుమతి పొందలేదనీ, చెరువులో పౌల్ట్రీ ఫామ్ బావి తోడరాని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కొంత చెరువు శిఖం భూమిని కబ్జా చేసి షెడ్లు నిర్మించారనే వాదనలు ఉన్నాయి. ప్రభుత్వం పేదలకు పంపిణి చేసే బియ్యం అక్రమంగా పౌల్ట్రీ ఫామ్ కు తరలిస్తున్నారని తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ నరేష్ ఆరోపించారు. దీంతో పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం స్పందించి అవన్నీ తప్పుడు ఆరోపణలేనంటు, తమ వద్ద అధారాలు ఉన్నాయని కావాలనే తమపై కల్పితాలను ప్రచారం చేస్తున్నారని కొట్టిపారేసిన విషయం తెలిసిందే. కాగా పూర్తి వివరాలు మరోలా ఉండటం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. మహబూబాబాద్ మండలంలోని ఇస్లావత్ తండా పరిధిలో అక్రమంగా పౌల్ట్రీ ఫామ్ నిర్మాణం చేపట్టారని ఆరోపణలు చేస్తూ..,మాజీ సర్పంచ్ ఇస్లావత్ నరేష్ 2024 జనవరి 17న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేశారు. అలాగే విద్యా శాఖలో ఉద్యోగం చేస్తున్న ఇస్లావత్ లచ్చిరామ్ నాయక్ తన భార్య పేరుతో వీరభద్ర పౌల్ట్రీ ఫామ్ సర్వే నెం 282 గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా రైతుల అంగీకారం తీసుకోకుండా చెరువు శిఖంలో కొంత మేరకు భూమి కలుపుకొని అడ్డువచ్చిన రైతులను బెదిరించి పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటు





చేశారని నరేష్ ఆరోపిస్తూ జిల్లా విద్యాదికారికి పిర్యాదు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో 2024 జనవరి 22న జిల్లా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆర్ సి. నెం. 29/ఎ2/2024 గ్రామ సర్పంచ్ ఇస్లావత్ నరేష్ పిర్యాదు మేరకు పౌల్ట్రీ ఫామ్ నిర్మాణంపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ పరిధిలో పౌల్ట్రీ ఫామ్ నిర్మాణం చేపడుతున్నందున యాజమాన్యం తమ దగ్గరలో ఉన్న అనుమతి పత్రాలను గ్రామ పంచాయతీకి సమర్పించాలని తేదీ : 2021 జనవరి 28న గ్రామ పంచాయతీ నుండి కార్యనిర్వాహన అధికారి నోటీసులు జారీ చేశారు. పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినా స్పందించకపోతే ప్రజావాణిలో ఇచ్చిన పిర్యాదుపై మండల పంచాయతీ అధికారి విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఇంతలో సర్పంచ్ ల పదవి కాలం ముగిసింది. దీంతో మాజీ సర్పంచ్ ఇస్లావత్ నరేష్ ఎన్ని పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో స్పందించిన పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం తమ దగ్గర అన్ని అదారాలు ఉన్నాయంటూ.., ఇస్లావత్ నరేష్ రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇవ్వనందుకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్త వాదనలను తెరమీదకు తీసుకువచ్చారు. మరోపక్క పౌల్ట్రీ ఫామ్ అక్రమ నిర్మాణంపై ఆరోపణలు చేసిన నరేష్ స్పందిస్తూ పౌల్ట్రీ ఫామ్ కు ఉన్నా అధారాలను ఎందుకు బహిర్గతం చేయడం లేదనీ, తాను రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్లైతే రుజువు చేయాలని, పౌల్ట్రీ ఫామ్ అక్రమ నిర్మాణం కప్పిపుచ్చుకోవడం కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నరేష్ స్పష్టం చేశారు.

**అసలు నిజం పక్కదారి :**

పౌల్ట్రీ ఫామ్ అక్రమ నిర్మాణం పై చేసిన పిర్యాదు పై ఒకరినొకరు పరస్పర ఆరోపణలతో అసలు నిజం పక్కదారి పడుతుందని ఇంతకీ పౌల్ట్రీ ఫామ్ నిర్మాణంకు అనుమతులు ఉన్నట్లా..? లేనట్లా..? అనే విషయాన్ని అధికారులే తేల్చాలనీ స్థానికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే వచ్చిన పిర్యాదు మేరకు అధికారులు విచారణ చేసి నిజ నిర్ధారణ చేయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విచారణ చేయకుండా వ్యవహారాన్ని అధికారులే నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

వి-శాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# 'ఓం భీమ్ బుష్ ఫస్ట్ లుక్ రిలీజ్

'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వంలో అప్ కమింగ్ ఫిల్మ్ లో బ్యాంగ్ బ్రదర్స్‌గా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్ రైడ్ అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రానికి 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్ ని ఖరారు చేశారు. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్ట్ ను నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. ప్రీలుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు. ముగ్గురు వ్యోమగాములు తమ చేతుల్లో పేలుడు పరికరాలతో అంతరిక్ష నౌకలో భూమిలోకి ప్రవేశిస్తున్నట్లు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని పామ్ ప్లేట్స్ తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు. ఫస్ట్ లుక్ క్రేజీగా అందరినీ అలరిచింది.
శ్రీ విష్ణు కామెడీ యూనిక్ టైమింగ్ లో దిట్ట, అతని గత చిత్రం సామజవరగమన విజయంతో ఉన్నత స్థాయికి దూసుకెళ్తున్న శ్రీవిష్ణు మరొక హిలేరియస్ పాత్రలో అలరించనున్నారు. ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కాంబో కామిక్ రిలీఫ్‌ను అందిస్తుంది. 'ఓం భీమ్ బుష్' అనేది తాంత్రిక విద్యలో జపించే మంత్రం, పిల్లలు ఆడు కునేటప్పుడు కూడా సరదా చెబుతుంటారు. నో



# బేగం పేట శ్మశానంలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'

అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమ్మ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ ఎంటర్‌టైనర్ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'గీతాంజలి' సినిమాకు ఇది సీక్వెల్. గీతాంజలి సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సాధించటమే కాదు ఓ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచి మరెన్నో సినిమాలకు దారి చూపించింది. ఇప్పుడు దీనికి సీక్వెల్‌గా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నద్ధమవుతోంది. కోన ఫిల్మ్స్ కార్పొరేషన్, ఎం.వి.వి.సినిమాస్ బ్యానర్స్‌పై కోన వెంకట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'లో హీరోయిన్ అంజలికి ఎంతో ప్రత్యేకమైనదనే చెప్పాలి. ఎందుకంటే ఆమె ఆ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు, ఆమె కెరీర్ మైల్ స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన స్పందన రావటమే కాదు అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ క్రమంలో మేకర్స్ ఈ సినిమాకు సంబంధించి టీజర్‌ను విడుదల చేయటానికి సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది.
ఫిబ్రవరి 24 రాత్రి 7 గంటలకు బేగంపేట శ్మశానంలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' టీజర్‌ను విడుదల చేయబోతున్నారు.హారర్ చిత్రం కావటంతో చిత్ర యూనిట్ టీజర్ లాంచ్‌ను ఇలా ప్లాన్ చేసింది. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి వేడుక జరగటం ఇదే తొలిసారి. గీతాంజలి సినిమా ఎక్కడైతే ముగిసిందో అక్కడే 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా స్టార్ట్ అవుతుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ ఏడాది ప్రథమార్ధంలో విడుదల చేయబోతున్నారు. అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్, సత్య, సునీల్, రవి శంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రలో మెప్పించనున్నారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు రాహుల్ మాధవ్ ఇందులో కీలక పాత్రలో నటించారు. ఇది ఆయన తొలి తెలుగు సినిమా కావటం విశేషం. హైదరాబాద్, ఊటీ బ్యాక్ డ్రాప్స్‌లో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా కథాంశం ఉంటుంది. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో ఈ సీక్వెల్ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.



# బ్లాక్ మ్యాజిక్‌తో భయపెడుతున్న 'షైతాన్'

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'షైతాన్'. ఇక ఈ మూవీ ఆర్ మాధవన్, జ్యోతిక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు వికాస్ బెహల్ దర్శకత్వం వహిస్తుండగా మహాశివరాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి రిలీజైన ఫస్ట్ లుక్, టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విడుదల తేది దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ షూరు చేశారు మూవీ మేకర్స్. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ చూస్తే వెకేషన్ కోసం మారుమూల గ్రామానికి వెళ్లిన అజయ్ దేవగన్ కుటుంబం అక్కడ ఒక అపరిచిత (మాధవన్) వ్యక్తి కారణంగా చిక్కుల్లో పడుతుంది. అయితే ఆ అపరిచిత వ్యక్తి ప్రయోగించిన బ్లాక్ మ్యాజిక్ నుంచి అజయ్ దేవగన్ తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేది స్టోరీ. జియో స్టూడియోస్ సమర్పణలో అజయ్ దేవగన్, జ్యోతి దేశ్‌పాండే, అభిషేక్ పాఠక్ ఈ మూవీని సంయక్తంగా నిర్మిస్తున్నారు. గుజరాతీ హారర్ థ్రిల్లర్ 'వష్' సినిమాకు ఈ మూవీ రీమేక్‌గా వస్తుంది.



# నేరుగా ఓటీటీలోకి 'రెజినా'


టాలీవుడ్ యువ హీరో శ్రీవిష్ణు నటించిన 'రాజ రాజ చోర' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునైన. ఆ తర్వాత తెలుగులో అవకాశాలు రాలేదు. కొంత గ్యాప్ తీసుకోని ఈ అమ్మడు నటించిన లేటేస్ట్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'రెజినా'. ఈ మూవీ తమిళ్ వెర్షన్ గతేడాది జూన్ 23న థియేటర్లలో విడుదల అయ్యింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళీ భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేశారు మేకర్స్. అయితే తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ప్రమోషన్స్ కూడా నిర్వహించారు. కానీ రెజీనాకు అనుకున్న స్థాయిలో మాత్రం స్క్రీన్స్ దొరకలేదు. దీంతో కేవలం తమిళంలో మాత్రమే రిలీజ్ చేయగా అక్కడ డిజాస్టర్‌గా నిలిచింది. ఇక ఇప్పుడు ఈ మూవీని తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో నేరుగా ఓటీటీలో రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా మేకర్స్ తెలుగు వెర్షన్ ను ఓటీటీలో విడుదల చేశారు. థియేటర్లలో విడుదలైన ఎనిమిది నెలల తర్వాత తెలుగు వెర్షన్ ను ఓటీటీలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సినిమాకి డొమిన్ డిసిల్వా దర్శకత్వం వహించగా అనంత్ నాగ్ కీలకపాత్ర పోషించారు. హీరోయిన్ సునైన ప్రధాన పాత్ర నటించింది. ఈ సినిమాను ఎల్లో బేర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సతీష్ నిర్మించారు. భర్త మరణంపై ఓ మహిళ ఎలా ప్రతీకారణం తీర్చుకుంది అనేదే ఈ సినిమా స్టోరీ. ఫిబ్రవరి 22 నుంచి రెజినా మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది.



# రకుల్ సెకెండ్ ఇన్నింగ్స్

నిర్మాత జాకీ భగ్నానీతో రకుల్ ప్రీత్ సింగ్ జీవితాన్ని పంచుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరు వివాహ బంధంతో ఒకటయ్యారు. మరి రకుల్ ఇకపై సినిమాలు చేస్తుందా? లేక కుటుంబ జీవితానికే అంకితమవుతుందా? అంటే రకుల్ యధావిధిగా సినిమాలు చేస్తుందని తెలుస్తుంది. పెళ్లి కి-కెరీర్ కి సంబంధం లేదని ఇప్పటికే చాలా మంది నాయికలు నిరూపించారు. పెళ్లి చేసుకుని సినిమాలు కొనసాగిస్తున్న వారెంతో మంది. బాలీవుడ్ లో కరీనాకపూర్..దీపికా పదుకొణే.. ప్రియాంక చోప్రా...ఐశ్వర్యారాయ్..రాణీ ముఖర్జీ..కత్రినా కైఫ్ లాంటి సీనియర్ భామలెంతో మంది కొనసాగుతున్నారు. సమంత..లావణ్య త్రిపాఠి..కాజల్ అగర్వాల్ లాంటి భామలు టాలీవుడ్ లో కొనసాగుతున్నారు. మరి ఇంత మంది భామలు సినిమాలు చేస్తుండగా రకుల్ ఎందుకు సినిమాల నుంచి తప్పకుంటుంది? అంటే అందుకు ఛాన్సే లేదు. రకుల్ యధావిధిగా కెరీర్ కొనసాగిస్తుంది. పెళ్లికి ముందే అమ్మడు కొన్ని ప్రాజెక్ట్ లకు కమిట్ అయింది. వాటి లో కొన్ని సెట్స్ లో ఉన్నాయి. ఒకటి రెండు చిత్రాలు ప్రారంభం కావాల్సి ఉంది. కొత్త కథలకు సంబంధించి సంప్రదింపులు వేగంగా జరుపు కుంది. రకుల్ యాక్టివిటీ ఇలా కనిపిస్తున్నప్పడు పెళ్లి అనేది ఆమెని ఎలా ఆపగలదు? అన్న డౌట్ రాక మానదు. ఓ తెలుగు సినిమాకి కూడా సైన్ చేయడానికి రెడీగా ఉందని తాజా సమాచారం. ఆ ప్రాజెక్ట్ వివరాలు ఏంటి? అన్నది ఇంకా బయటకు రాలేదు గానీ రకుల్ రేపోమాపో సైన్ చేస్తుందని టాక్ వినిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే మార్కెట్ లో పెళ్లికాని భామలకంటే పెళ్లైన భామలకే ఎక్కువ గిరాకీ కనిపి స్తుంది. ఈ విషయంలో భార్యామణులు భర్తల ఇమేజ్ ని సైతం తెలివిగా ఎన్ క్యాష్ చేసుకుంటున్నారని చెప్పొచ్చు. పెళ్లైన హీరోయిన్ భర్త స్టార్ హీరోనో...పేరున్న నటుడో.. నిర్మాత అయితే ఈవిడ ఆయన భార్య అంట కదా? అన్నిచోట్లా చర్చకొస్తుంది. అది సినిమాకి ఎంతగానే ఉపయోగ పడుతుంది.

# సి 202' ట్రైలర్ విడుదల



మైటీ ఒక్ పిక్చర్స్ పతాకం పై తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలో మనోహరి కె ఎ నిర్మాతగా మున్నా కాశి హీరో గా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న హర్రర్ థ్రిల్లర్ చిత్రం 'సి 202'. ఈ చిత్రం ఆద్యంతం రాత్రిపూట చిత్రీకరించబడింది. షూటింగ్ అంత పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. అయితే ఒక డైలాగ్ కూడా లేకుండా ముఖ్య తారాగణాన్ని చూపిస్తూ అదిరిపోయే సౌండ్ ఎఫెక్ట్స్ తో రెండు నిమిషాల ఎనిమిది సెకెన్ల ట్రైలర్ ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ ట్రైలర్ ను సొంత బ్యానర్ మైటీ ఒక్ పిక్చర్స్ యూట్యూబ్ ఛానల్ లో ప్రేక్షకులకి అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా దర్శకుడు, హీరో మున్నా కాశి మాట్లాడుతూ "ఈరోజు 'సి 202' చిత్రం యొక్క ట్రైలర్ ను విడుదల చేసాం. ఒక డైలాగ్ కూడా లేకుండా క్యారెక్టర్ లను చూపిస్తూ మంచి సౌండ్ ఎఫెక్ట్స్ తో మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ప్రేక్షకులకు మా సినిమా మీద అంచనాలు పెంచేలా రూపొందించాము. మా ట్రైలర్ కి 'సౌండ్ ఆఫ్ సి 202 అని పిలుచుకుంటున్నాము. మా ట్రైలర్ ని మంచి సౌండ్ సిస్టమ్ తో చూడండి, ఖచ్చితంగా మా 'సి 202' చిత్రం మీద మీ అంచనాలు పెరుగుతాయి. మా 'సి 202' చిత్రం ఆద్యంతం రాత్రిపూట చిత్రీకరించబడింది. కథ స్క్రీన్ ప్లే చాలా ఇంట్రెస్టింగ్గా అద్భుతమైన సస్పెన్స్ తో భయపడే హారర్ సన్నివేశాలతో మంచి త్రిల్లింగ్ ఎపిసోడ్స్ తో సినిమా ని చిత్రకరించాము. షూటింగ్ అంత పూర్తి అయింది. ప్రస్తుతానికి రామానాయుడు స్టూడియోస్ లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సాంకేతికంగా మేము హైఎండ్ కెమెరాలను మరియు మంచి లైటింగ్ పరికరాలు ఉపయోగించాము. మా చిత్రం లో తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలు పోషించారు అని తెలిపారు.

# యముడు ప్రాత నా అదృష్టం: అజయ్ ఘోష్



సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో "అభిమాని "అనే వెబ్ ఫిలిం చేస్తున్నారు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఆ సినిమా పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాను సోషల్ మీడియాలో సురేష్ కొండేటి అనౌన్స్ చేశారు . ది డిజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనేది ట్యాగ్‌లైన్. . అభిమాని పోస్టర్ చూస్తుంటే.. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథగా ఈ సినిమా రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా, ఎస్కే రహ్మాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము మ్యూజిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈ సినిమాను బషీరమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ లో నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమాలో యముడిగా నటించిన అజయ్ ఘోష్ తాజాగా ప్రసాద్ ల్యాబ్ లో తన డబ్బింగ్ వర్క్ పూర్తి చేశారు. సంధర్భంగా ఆయన మాట్లాడుతూ "యముడు పాత్ర అనగానే తెలుగు వారికి కైకాల సత్యనారాయణ గారు గుర్తుకు వస్తారు. అలాంటి మహానుభావులు పోషించిన పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. ఈ పాత్రలో నా నటన మీ అందరినీ కట్టిపడేస్తుంది. నాకు ఈ పాత్ర ఇచ్చిన డైరెక్టర్ కి థాంక్స్. సురేష్ కొండేటి గారిని ప్రెస్ మీట్స్ లో చూసి ఇప్పుడు ఆయన హీరోగా నేను యముడిగా చేయడం చాలా బాగుంది. ఖచ్చితంగా అందరినీ అలరించే సబ్జెక్ట్ ఇది అన్నారు. దర్శకుడు రాంబాబు దోమకొండ మాట్లాడుతూ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతన్నాయి, త్వరలో సినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాము అన్నారు . అనుకున్నదానికంటే అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సురేష్ కొండేటి గారు, అజయ్ ఘోష్ గారు అద్భుతం గా నటించి ఆ పాత్రలకు ప్రాణం పోశారు. అలాగే మరొక ముఖ్య పాత్ర లో అన్నపూర్ణమ్మ గారి సహకారం మరువలేనిది అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.